## అమెరికాలో హిందూ దేవాలయంపై దాడి

న్యూఢిల్లీ : : అమెరికాలోని ఓ హిందూ దేవాలయంపై దాడి జరిగింది. కాలిఫోర్నియాలోని చినో హిల్స్ బాప్స్ స్వామినారాయణ్ మందిరంపై భారత్‌కు వ్యతిరేకంగా విద్వేషపు రాతలను రాశారు. గ్రాఫిటీ గ్రూప్ ఈ మందిరంపై విద్వేషం నింపేలా రాతలు రాసింది. అమెరికాలో మరో హిందూ టెంపుల్‌పై ఇలాంటి దాడే ఐదు నెలల క్రితం జరిగింది. కాగా బాప్స్ ఈ ఘటనపై స్పందించింది. హిందూ సమాజం ఈ విద్వేషానికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడుతుందని తెలిపింది. చినో హిల్స్, సదరన్ కాలిఫోర్నియా కమ్యూనిటీ కలిసి ఈ విద్వేషాన్ని పాతుకపోకుండా చూస్తాము. మన ఉమ్మడి మానవత్వం, విశ్వాసం తప్పకుండా శాంతిని కోరుకుంటాయని బాప్స్ సోషల్ మీడియాలో పేర్కొంది. బాప్స్ స్వామినారాయణ్ మందిరంపై 'హిందూస్ గో బ్యాక్' అంటూ గ్రాఫిటీ రాతలు రాశారు. కాగా, ఈ ఘటనపు హిందూస్ ఇన్ నార్త్ అమెరికా సంస్థ ఖండించింది. మీడియా, మేధావులు అసలు హిందూ వ్యతిరేకత లేదని, హిందూ ఫోబియా అనేది కేవలం ఊహా జనితమే అని ప్రచారం చేస్తాయి. కానీ ఇలాంటి సంఘటనలు వారికి కనపడవు అని హిందూస్ ఇన్ నార్త్ అమెరికా పేర్కొంది. 2022 నుంచి ఇప్పటి వరకు 10 హిందూ మందిరాలపై దాడి జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై ఎఫ్‌బీఐ విచారణ జరపాలని హిందూ అమెరికా ఫౌండేషన్ డిమాండ్ చేసింది. పవిత్రమైన స్థలాల్లో యాంటీ హిందూ రాతలపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. అమెరికాలో హిందూ దేవాలయంపై దాడిని భారత ప్రభుత్వం ఖండించింది. కాలిఫోర్నియాలోని హిందూ దేవాలయంపై జరిగిన దాడి వార్తలను చూశాం. ఇలాంటి నీచమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రార్థనా స్థలాలకు తగిన భద్రత కల్పించాలని విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏప్రిల్ 11న ఒంటిమిట్ట
## సీతారాముల కల్యాణం: టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

అమరావతి : టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు నేడు వైఎస్సార్ జిల్లాలోని ఒంటిమిట్ట పుణ్యక్షేత్రంలో పర్యటించారు. ఇక్కడి కోదండ రామాలయంలోని కల్యాణ వేదికను పరిశీలించారు. త్వరలో శ్రీరామనవమి వస్తున్న నేపథ్యంలో, కల్యాణోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు స్పందిస్తూ, ఏప్రిల్ 5 నుంచి 15వ తేదీ వరకు ఒంటిమిట్ట రాముల వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని వెల్లడించారు. ఏప్రిల్ 11న సీతారాముల కల్యాణం ఉంటుందని తెలిపారు. ఒంటిమిట్ట రాముల వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువస్త్రాలు, ముత్యాలు, తలంబ్రాలు అందజేస్తారని వివరించారు. సీతారాముల కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ముత్యాల తలంబ్రాలు అందజేస్తామని బీఆర్ నాయుడు వెల్లడించారు.

## పాకిస్థాన్ కు వెళ్లొద్దు.. అమెరికా ట్రావెల్ అడ్వైజరీ

న్యూఢిల్లీ : పాకిస్థాన్ లో ఉగ్ర దాడులు జరిగే ప్రమాదం ఎక్కువ.. ఉన్నట్టుండి దాడులు జరగొచ్చు. వీలైనంత వరకూ ఆ దేశానికి వెళ్లకుండా ఉండడమే మంచిదంటూ అమెరికా తన పౌరులకు తాజాగా ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. పాకిస్థాన్ వెళ్లేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకుంటే భారత సరిహద్దు ప్రాంతాలకు, బలూచిస్థాన్, ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్ లకు అస్సలు వెళ్లొద్దని హెచ్చరించింది. ఆయా ప్రావిన్స్ లలో ఎప్పుడు ఎక్కడ ఉగ్ర దాడులు జరిగే అవకాశం ఉందనేది చెప్పలేమని, పౌరులను లక్ష్యంగా చేసుకుని టెర్రరిస్టులు దాడులు జరిపే ప్రమాదం ఉందని తెలిపింది. నియంత్రణ రేఖ వెంట ఉగ్రవాద కార్యకలాపాలతోపాటు సైనిక ఘర్షణలు జరిగే అవకాశముందని హెచ్చరించింది. పాకిస్థాన్‌కు వెళ్లేవారూ ఈ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. మార్కెట్లు, రవాణా కేంద్రాలు తదితర ఏరియాలలో పౌరులను, పోలీసులను, సైనికులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులు చేసే అవకాశం ఉందని చెప్పింది. ఈమేరకు శుక్రవారం (అమెరికా కాలమానం) ఈ ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది. ఇందులో లైన్ ఆఫ్ కంట్రోల్ ఏరియాకు అస్సలు ప్రయాణించవద్దని లెవెల్ 4 హెచ్చరికలు జారీ చేసింది. సరిహద్దుల్లో మిలిటెంట్ గ్రూపులు దాడులు చేయొచ్చని, సరిహద్దులకు రెండువైపులా రెండు దేశాలు భారీ స్థాయిలో భద్రతా బలగాలను మోహరించాయని వివరించింది. పాక్ నుంచి భారత్ లో అడుగుపెట్టేందుకు ఉన్న ఏకైక అధికారిక మార్గం వాఘా బార్డర్ మాత్రమేనని, సరిహద్దులు దాటి భారత్ లో అడుగుపెట్టాలంటే వీసా తప్పనిసరి అని పేర్కొంది. ముందు వీసా తీసుకున్నాకే బార్డర్ వద్దకు వెళ్లాలని, వాఘా బార్డర్ వద్ద వీసా పొందే అవకాశం లేదని వివరించింది.

## తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే
## ఎవరూ రావడంలేదు: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పద్మశాలి మహాసభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, కులగణనతో బీసీలకు న్యాయం చేయాలన్నది రాహుల్ గాంధీ ఆశయం అని, తెలంగాణ వ్యాప్తంగా పకడ్బందీగా కులగణన చేశామని స్పష్టం చేశారు. కులగణన నచ్చనివారే సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కులగణనలో తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే ఎవరూ రావడంలేదని విమర్శించారు. తప్పుడు ప్రచారం చేస్తూ, బలహీన వర్గాల హక్కులను కాలరాయాలని చూస్తున్నారని ఆగ్రహం వెలిబుచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీది కీలకపాత్ర అని వెల్లడించారు. ఉద్యమం కోసం ఆయన ఎన్నో త్యాగాలు చేశారని తెలిపారు. నీడ లేని వాళ్లకు తన ఇల్లు ఇచ్చారని వివరించారు. అలాంటి మహనీయుడిని, తెలంగాణ వచ్చాక పట్టించుకోవడం లేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే మాజీ సీఎం వెళ్లలేదని పరోక్షంగా కేసీఆర్ పై విమర్శలు చేశారు. ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతామని ప్రకటించారు. తమ ప్రభుత్వంలో రైతులతో పాటు నేతన్నలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల్లోని స్త్రీలకు రెండు చీరల చొప్పు ఇస్తామని వెల్లడించారు. నేతన్నలకు రూ.1.30 కోట్ల చీరలు నేసే ఆర్డర్లు ఇస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## వాణిజ్య సంబంధాల
## బలోపేతానికే టారిఫ్ కట్స్.. ట్రంప్ ఒత్తిడేం లేదు..!

మొదటి పేజి తరువాయి

డొనాల్డ్ ట్రంప్ చెప్పుకోవడంపై భారత్ స్పందించింది. ట్రంప్ వ్యాఖ్యలను భారత అధికారిక వర్గాలు తోసిపుచ్చాయి. సుంకాల తగ్గింపు చర్యలు నిజమే అయినా ట్రంప్ ఒత్తిడి ఈ నిర్ణయం తీసుకోలేదని తెలిపాయి. అభివృద్ధి చెందిన దేశాలతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడానికే ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పాయి. గతంలో చేసుకున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల నేపథ్యంలో వరుసగా ఆస్ట్రేలియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, స్విట్జర్లాండ్, నార్వే లాంటి దేశాలపై భారత్ సుంకాలను తగ్గించిందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇప్పుడు ఐరోపా సమాఖ్యతో, యూకేతో పలు ఒప్పందాల కోసం చర్చలు జరుగుతున్నాయని, ఈ క్రమంలోనే అగ్రరాజ్యంతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి సుంకాలను తగ్గించాలని న్యూఢిల్లీ నిర్ణయం తీసుకుందని తెలిపారు. అంతేతప్ప అమెరికా భారత్‌పై విధించనున్న సుంకాల భయంతో కాదని అన్నారు.అయితే.. వ్యవసాయ ఉత్పత్తులు మినహా అన్ని వస్తువులపై సుంకాలను తగ్గించాలని అమెరికా భారత్‌ను కోరింది. వాస్తవానికి భారత్‌కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. గత ఏడాది ఇరుదేశాల మధ్య వాణిజ్యం రికార్డు స్థాయిలో 118.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. 2030 నాటికి దీన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్యంతో భారత్ ముందుకు వెళ్తోంది.కాగా భారత్, చైనా సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ పలుమార్లు చెప్పారు. భారత్‌ను టారిఫ్ కింగ్‌గా అభివర్ణిస్తూ.. భారత్ తన వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తోందని ఆరోపించారు. ఏప్రిల్ 2న భారత్, చైనా దేశాలపై తాము విధించే సుంకాలు అమెరికా దశను మార్చనున్నాయని అన్నారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక...
## వారికి షాక్ ఇవ్వనున్న ఏఐసీసీ



హైదరాబాద్ : తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల కు నగారా మోగిన సంగతి తెలిసిందే. మార్చ్ 20న జరగబోయే ఈ ఎన్నికలకు, 10వ తేదీన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. కాగా శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న అభ్యర్థుల సంఖ్యను బట్టి 4 స్థానాలు రానున్నాయి. అయితే ఈ నాలుగు స్థానాల అభ్యర్థుల కోసం సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క(), ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ పెద్దలతో మంతనాలు సాగిస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ తో రాష్ట్ర నాయకులు జరిపిన జూమ్ మీటింగ్ చర్చలు ఓ కొలిక్కి వచ్చినట్టు సమాచారం. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఐ )కి ఒక సీటు ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. అయితే కాంగ్రెస్ అధిష్టానం మరో కీలక నిర్ణయం తీసుకోనుందని తెలుస్తోంది. ఈసారి కొత్తవారికి ఛాన్స్ ఇచ్చేందుకు ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. గత ఎన్నికల్లో పోటీ చేసిన వారికి, కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల్లో ఉన్నవారికి అవకాశం ఇవ్వకూడదని నిర్ణయించిన్నట్టు తెలుస్తోంది. ఆదివారం సాయంత్రం అధిష్టానాన్ని మీనాక్షీ నటరాజన్ నివదిక ఇవ్వనున్నారు. ఇక ఈ ఎన్నికల్లో సంఖ్యా బలాన్ని బట్టి బీఆర్ఎస్ కు ఒక ఎమ్మెల్సీ స్థానం రానుంది. బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరనేది ఇంకా ఖరారు కానప్పటికీ.. సత్యవతి రాథోడ్ , దాసోజు శ్రవణ్ లను గులాబీ బాస్ డిసైడ్ చేయనున్నట్టు ఆ పార్టీ వర్గాల సమాచారం.

# అమరావతిలో కీలక అడుగులు




మొదటి పేజి తరువాయి

ఏడీబీ, హడ్కోలతో ఒప్పందం చేసుకున్నారు. రుణాల ద్వారా దశల వారీగా అమరావతి కోసం రూ 31వేల కోట్లు రానున్నాయి. నిలిచిపోయిన పనులకు ఈ ఏడాది జనవరిలో సీఆర్?డీఏ టెండర్ల ప్రక్రియ ప్రారంభించాయి. ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ వల్ల వీటి ఖరారు ఆలస్యమైంది. ఎన్నికల కోడ్ తొలగిపోవడంతో టెండర్ల ప్రక్రియ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా కాంట్రాక్టర్లను ఖరారు చేసారు.

అధికారుల కసరత్తు

అమరావతిలో కొనసాగిస్తున్న నిర్మాణాల్లో భాగంగా గతంలో నిర్ణయించిన భవనాల డిజైన్లలో మార్పులు ఉండవని అధికారులు చెబుతున్నారు. తాజాగా అమరావతిలో 90 పనులు చేయాలని నిర్ణయించింది. వీటిలో రూ.48,000ల కోట్లతో 73 పనులకు పరిపాలనా ఆమోదం తెలిపింది. వీటిలో రూ.40,000 కోట్ల విలువైన 62 పనులకు టెండర్లు పిలిచింది. ఫైనాన్షియల్ బిడ్ల పరిశీల న అనంతరం ఏజెన్సీలను ఫైనల్ చేశారు. ఇప్పటి వరకు పిలిచిన టెండర్లలో నాలుగు పనులకు ఒక్క బిడ్ కూడా దాఖలుకాలేదు. ఎన్జీఓ, జీఓ క్వార్టర్ల పనులకు పిలిచిన టెండర్లకు ఎవరూ ముం దుకు రాలేదు. వీటికి కొత్తగా టెండర్లు పిలిచేందుకు అధికారులు కసరత్తు చేపట్టారు.

ప్రణాళికా బద్ధంగా

తాజాగా 8 పనుల టెండర్లను తెరిచారు. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో మౌలిక వసతుల కల్పనకు టెండర్ల గడువు ఈ నెల 5తో ముగిసింది. బంగ్లాలకు సంబంధించి రెండు పనుల టెండర్ల గడువు 7తో ముగిసింది. సాంకేతిక బిడ్లను తెరిచి అర్హతలను పరిశీలిస్తున్నారు. వీటిని రెండో కమిటీ పరిశీలనకు పంపనున్నారు. ఐకానిక్ టవర్ల పునాదుల పటిష్ఠత పరిశీలించాక నిర్మా ణానికి వీలుగా టెండర్లు పిలవాలని నిర్ణయించారు. దీంతో.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రణాళికా బద్ధంగా అమరావతి విషయంలో నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పుడు తిరిగి నిర్మాణాలు ప్రారంభిస్తున్న ప్రభుత్వం.. మూడేళ్ల కాల పరిమితి నిర్దేశించింది.

## ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో 55 స్కూల్స్ వచ్చేశాయ్!

మొదటి పేజి తరువాయి

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రూ.11,600 కోట్లతో 55 పాఠశాల నిర్మాణం కోసం మంజూరు చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిన్న జీవో విడుదల చేసినట్లు వెల్లడించారు. ఇంటర్‌నేషనల్ లెవల్, టెక్నాలజీతో వచ్చే ఇటు వంటి రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రైవేటులోనే కాదు దేశంలో కూడా ఎక్కడా లేదన్నారు. ఒక్కో స్కూల్ 20 నుంచి 25 ఎకరాల ప్రాంగణం, అద్భుతమైన క్రీడా మైదానాలు, టీచింగ్ చెప్పే స్టాఫ్ కూడా అక్కడే ఉండే విధంగా కావాల్సిన వసతులు కల్పిస్తున్నట్లు కీలక వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ ఎడ్యుకేషన్, మినీ థియేటర్ సహా అధ్భుతమైన డిజైన్ చేసి.. పేద విద్యార్థుల కోసం అత్యున్నత ప్రమాణాలతో పాఠశాలల నిర్మాణం ఉంటుందన్నారు. విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడే సిలబస్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ప్రపంచాన్ని శాసించే కంపెనీల్లో పనిచేసే విధంగా ఈ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సూచనలతో విద్యపై ఫోకస్ పెట్టామని చెప్పారు. సమాజానికి మేలు చేయాలనే ఆలోచనతో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నా కూడా.. ప్రతి పైసా ప్రజల కోసం ఎలా ఖర్చు చేయాలా? అని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఈ పాఠశాలలను వినియోగించుకోవాలని సూచించారు.

## మహిళా దినోత్సవ
## సభలో రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలే: హరీశ్ రావు

మొదటి పేజి తరువాయి

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెప్పారని... అబద్ధానికి ప్యాంట్, షర్టు వేస్తే రేవంత్ రెడ్డిలా ఉంటుందని విమర్శించారు. మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చామన్నారని... ఆ రుణాలు ఎలా ఇచ్చారో చెప్పాలని నిలదీశారు. ఒకవేళ రూ.21 వేల కోట్ల రుణాలు నిజంగానే ఇచ్చి ఉంటే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి తోడు డిప్యూటీ సీఎం (మల్లు భట్టి విక్రమార్క) కూడా గోబెల్స్ ప్రచారంలో ఆరితేరారని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిందే ఇస్తూ... రూ.21 వేల వడ్డీ లేని రుణం అని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలను కాంగ్రెస్ సర్కారు మరింత మోసం చేస్తోందని, ఇచ్చే రూ.5 లక్షల వడ్డీ లేని రుణం కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని ఆరోపించారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది గుండు సున్నా అని, కాంగ్రెస్ ప్రచారం అంతా బోగస్, డొల్ల అని హరీశ్ రావు విమర్శించారు. నిన్న మీ అబద్ధాలు వినలేక సభ నుంచి మహిళలు వెళ్లిపోయారని వెల్లడించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అబద్ధాలు చెప్పడం మానుకోవాలని హితవు పలికారు.

## 2040 నాటికి చంద్రుడిపై మనిషిని దింపుతాం: కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా వివరించారు. అంతరిక్ష బడ్జెట్ 2013-14లో 5,615 కోట్ల నుండి ఇటీవలి బడ్జెట్‌లో 13,416 కోట్లకు పెరిగిందని, ఇది 138.93 శాతం ఎక్కువ అని పేర్కొన్నారు. ఇస్రో ఇటీవల నావిక్ ఉపగ్రహంతో తన 100వ ఉపగ్రహ ప్రయోగాన్ని జరిపింది, ఇది భారతదేశ అంతరిక్ష ప్రయాణంలో కీలకమైన మైల్‌స్టోన్‌గా ఆయన అభివర్ణించారు. ఇండియన్ స్పేస్ రిసెర్చ్ రంగంలో స్టార్టప్‌ల సంఖ్య పెరుడుతూ మంచి ఆదాయ వనరుగా మారుతుందన్నారు. ఇండియా 433 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించింది, వాటిలో 396 ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో 2014 నుంచి జరిగాయి. ఈ ప్రయోగాలతో 192 మిలియన్ డాలర్లు, 272 మిలియన్ యూరోల ఆదాయాన్ని ఆర్జించాయని వెల్లడించారు. భవిష్యత్ అంతరిక్ష కార్యకలాపాలపై దృష్టి సారించి, అంతరిక్ష పరిశోధన కోసం ఇండియా సిద్ధం చేసుకున్న ప్రణా ళికను ఆయన తెలిపారు. భారతదేశపు మొట్టమొదటి మానవ అంతరిక్ష మిషన్.. గగన్‌యాన్ మిషన్ కోసం ట్రయల్స్ 2025 చివరి నాటికి %=వ్యోమిత్ర% మిషన్‌తో ప్రారంభం కానున్నాయని ఆయన ప్రక టించారు. ఈ మిషన్ కోసం నలుగురు వ్యోమగాములను గుర్తించారు, ఒకరిని ఇప్పటికే అమెరికా అంత ర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించడానికి ఆహ్వానించింది. 2035 నాటికి ఇండియా, "భారత్ అంతరిక్ష్ స్టేషన్"ను స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2040 నాటికి భారతదేశం తన మొదటి వ్యోమగామిని చంద్రునిపైకి పంపాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. ఆర్థిక వ్యవస్థకు ప్రధాన స్తంభాలలో ఒకటైన భారత వ్యవసాయ రంగంలో అంతరిక్ష సాంకేతికత పాత్రను కూడా కేంద్ర మంత్రి వివరించారు. వాతావరణ అంచనా, కమ్యూనికేషన్, విపత్తు సంసిద్ధత, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, పట్టణ ప్రణాళిక, భద్రతను మెరుగుపరచడంలో ఇది అమూల్యమైన శక్తిగా మారిందని పేర్కొన్నారు. పొరుగు దేశాలు భారతదేశ ఉపగ్రహ వ్యవస్థలపై ఎక్కువగా ఆధారపడుతున్నాయని, లోకల్ స్పేస్ లీడర్‌గా ఇండియా స్థానాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ గర్వంగా చెప్పారు.

## పద్మశాలీలను అభ్యున్నతే లక్ష్యమే
## మా ప్రభుత్వం విధానం

మొదటి పేజి తరువాయి



ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో నేతన్నలకూ అంతే ప్రాధాన్యత ఇవ్వాలన్న విధానపరమైన నిర్ణయంతో పని చేస్తున్నదన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో అఖిల భారత పద్మశాలి మహాసభకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , టీజీఎండీసీ ఛైర్మన్ ఈరవత్రి అనిల్ , పద్మశాలీ సంఘ నాయకులు, తదితరులు హాజరై ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. పద్మశాలీలు ఆత్మగౌరవంలోనే కాదు, త్యాగంలోనూ ముందుటారని అలాంటి పద్మశాలీలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని ధ్వజమెత్తారు. టైగర్ నరేంద్ర త్యాగం లేకుండా మలిదశ తెలంగాణ ఉద్యమం ముందుకు సాగలేదనేది నిజం అన్నారు. అలాంటి ఆలె నరేంద్రను కాంగ్రెస్ పార్టీ కేంద్ర మంత్రిగా చేస్తే కేసీఆర్ అనే ధృతరాష్ట్రుడు ఆలె నరేంద్ర పార్టీని బీఆర్ఎస్ లో విలీనం చేసుకోవడమే కాకుండా ఆయనను ఖతం చేసిన కథ పద్మశాలీలందరికీ తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ పద్మశాలీలను రాజకీయంగా ప్రోత్సహించిందన్నారు. ఏ మాత్రం అవకాశం వచ్చినా పద్మశాలీలను అభ్యున్నతే లక్ష్యమే మా ప్రభుత్వం విధానం అన్నారు.

ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు:

బీఆర్ఎస్ పెట్టినప్పుడు నీడ కల్పించిన కొండా లక్ష్మణ్ బాపూకు కేసీఆర్ నిలువ నీడ లేకుండా చేశారని ఆయన చనిపోతే కనీసం చూడటానికి వెళ్లలేదని మండిపడ్డారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ లేదు. గత ప్రభుత్వం ఆ ప్రయత్నమూ చేయలేదు. మేము అధికారంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఐఐహెచ్‌టీ సాధించడమే కాకుండా దానికి కొండా లక్ష్మణ బాపూజీ పేరు పెట్టుకున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆదర్శమూర్తిగా నిలిచిన లక్ష్మణ్ బాపూజీ పేరును ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి పెడతామని ప్రకటించారు. తెలంగాణ సాధన, తెలంగాణ నిర్మాణంలో పద్మశాలీలది గొప్ప పాత్ర అని కొనియాడారు. గత పాలకుల కుటుంబాలు జోలె పెట్టుకుని సిరిసిల్లకు వస్తే ఆ జోలెలో ఓట్లు, నోట్లు వేసి వారికి రాజకీయ నీడ ఇచ్చింది పద్మశాలిలు కాదా అన్నారు.

మార్కండేయ భవనం నిర్మాణానికి రూ.కోటి:

మహారాష్ట్రలోని షోలాపూర్ లో మన పద్మశాలీలు చాలా మంది ఉన్నారని అక్కడ పద్మశాలీ ఆత్మగౌరవాన్ని నిలిపేలా మార్కండేయ భవనం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయలు ఇచ్చి సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పద్మశాలిల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నానని సీఎం చెప్పారు. మీ సోదరుడు రేవంత్ అన్న ముఖ్యమంత్రిగా ఉన్నారు. మీకు కావాల్సిన పనులు చేయించుకోండి. చేయించుకోకపోతే అది మీ తప్పే అవుతుంది. మీరు అడిగింది ఇవ్వడం నా కర్తవ్యం అన్నారు. మీ అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలతో రావాలని వాటిని ఆమోదించే బాధ్యత నాది అని చెప్పారు. తెలంగాణకు రెండో ముఖ్యమంత్రిగా అత్యంత చిన్న వయసులో నాకు ఈ పదవి వచ్చింది. మీ అభిమానాన్నే నేను ఆశిస్తున్నాను. మీరు నన్ను గుండెల్లో పెట్టుకోడి మీ అభివృద్ధిలో భాగస్వామిని అవుతానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పద్మశాలీలు ఉత్పత్తి చేసిన బతుకమ్మ చీరల బిల్లులు బకాయిలు పెట్టి ప్రభుత్వాన్ని మాకు అప్పగించిందన్నారు. గత ప్రభుత్వం నాసిరకమైన బతుకమ్మ చీరలను పంపిణీ చేసింది. మేము వచ్చాక ఆ ఆర్డర్లను రద్దు చేస్తే నేతన్నలు ఇబ్బందులు పడతారని టీజీఎండీసీ ఛైర్మన్ ఈరవత్రి అనిల్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అధికారులు నా దృష్టికి తీసుకువచ్చారు. దాంతో ఈ రాష్ట్రంలోని 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు చీరలు ఇచ్చేలా ఒక కోటి 30 లక్షల చీరలు పద్మశాలీలకు ఆర్డర్ ఇచ్చామన్నారు.

కులగణనను పురిటిలోనే గొంతునొక్కాలని కుట్ర:

కులగణనను పురిటిలోనే గొంతునొక్కాలని కొంత మంది కుట్ర చేస్తున్నారని సీఎం ఆరోపించారు. ఆ కుట్రదారులను తిప్పికొట్టాలని మీ శక్తి, యుక్తిని ప్రదర్శించి నాకు అండగా నిలబడాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి చూపిస్తానన్నారు. మా లెక్కలపై బీఆర్ఎస్ , బీజేపీలు విమర్శలు చేయడం కాదని ఎక్కడ తప్పులు ఉన్నాయో చూపించాలని అసెంబ్లీలో సవాల్ విసిరితే తోకముడిచారన్నారు. బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధం అయితే అది కేంద్రంలో నరేంద్ర మోడీ మెడ మీద కత్తిలా మారుతుందని అందుకే బీఆర్ఎస్, బీజేపీ కలిసి తొండి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

# సమరానికి సై - కేసీఆర్ కీలక నిర్ణయం..!!

మొదటి పేజి తరువాయి



కావటంతో ఇప్పుడు కొత్త సమీకరణాలు మొదలయ్యాయి. ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాల కేంద్రంగా కొత్త వ్యూహాలు అమలు చేసేందుకు అధికార - విపక్ష పార్టీలు సిద్ధం అవుతున్నాయి. ఈ సమావేశాలకు మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ మేరకు ఇప్పటికే పార్టీ నేతలకు స్పష్టత ఇచ్చారు. ఈ నెల 11న పార్టీ ఎమ్మెల్సీలు - ఎమ్మెల్యేల తో కేసీఆర్ కీలక భేటీ ఏర్పాటు చేసారు. అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని టార్గెట్ చేయటం పై కేసీఆర్ పార్టీ ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేయనున్నారు.

బరిలో ఒకరా .. ఇద్దరా

తాజాగా పార్టీ నేతలతో సమావేశమైన కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం గురించి కీలక వ్యాఖ్యలు చేసారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి తగినంత సమయం ఇచ్చామని చెప్పుకొచ్చారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీ లో కాంగ్రెస్ సర్కార్‌ను ఎండగడుతామని కేసీఆర్ స్పష్టం చేసారు. కాగా 12వ తేదీ నుంచి 27వ తేదీవరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఎమ్మెల్యేల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై సమావేశంలో చర్చ జరుగుతోంది. రెండు స్థానాల్లో అభ్యర్థు లను నిలబెట్టేలా కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారు. అలాగే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనక్కి రప్పించేలా కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. సంఖ్యా బలం పైన స్పష్టత వచ్చిన తరువాత ఇద్దరిని బరిలోకి దించాలా.. ఒకరినే ఖరారు చేయాలా అనేది కేసీఆర్ నిర్ణయం తీసుకోను న్నారు. ఈ సాయంత్రానికి కేసీఆర్ ఈ విషయంలో నిర్ణయం వెలువరించే అవకాశం కనిపిస్తోంది.

### 11న కీలక భేటీ

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి ఏప్రిల్ 27 నాటికి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ వసం తంలోకి అడుగుపెట్టేవేళ సిల్వర్ జూబ్లీ పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. అలాగే ఏప్రిల్ 10న బీఆర్ఎస్ ప్రతినిధుల సభ హైదరాబాద్ వేదికగా జరుగ నుంది. ఇక, గతంలో అసెంబ్లీ బడ్జెట్ రోజున మాత్రమే కేసీఆర్ సభకు హాజరయ్యారు. ఇప్పుడు సభకు కేసీఆర్ హాజరవుతానని చెబుతున్నారు. పూర్తిగా సమావేశాలకు వస్తారా.. బడ్జెట్ ప్రసంగం నాడు మాత్రమే పరిమితం అవుతారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. కాగా, 11న ఎమ్మెల్యేలతో నిర్వహించే సమావేశంలో కేసీఆర్ కీలక నిర్ణయాలు వెలువరించే అవకాశం కనిపిస్తోంది.

## మాలల సాంస్కృతిక కళా జాతరలను జయప్రదం చేయండి

## డాక్టర్.చప్పిడి.వెంగళరావు ,దండేల.కృష్ణ పిలుపు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): సింగరాయకొండ మండలం,పాకల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర జై భీమ్ పీపుల్స్ జేఏసీ జాతీయ అధ్యక్షులు అంబటి.కొండలరావు అధ్యక్షతన మార్చి 16 న,ఒంగోలు లోని నెల్లూరు బస్టాండ్ దగ్గర వున్న అంబెద్కర్ కళా ఆడిటోరియంలో జరుగనున్న మాలల సాం స్కృతిక కళా జాతరల కరపత్రం అంబేద్కర్ స్టూడెంట్ అశోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏరిచర్ల.ఉజ్వల్ ఆవిష్కరణ చేశారు.ముఖ్య అతిధులు గా పాల్గొన్న మాలయువ సేన వ్యవస్థాపకులు,దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి.వెంగళరావు ,కార్యక్రమం నిర్వాహకులు,మాలమహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండేల.కృష్ణ లు సంయుక్తంగా మాట్లాడుతూ....రాష్ట్రంలో లక్ష మాల కుటుంబాలు,కళల పై ఆధార పడి దుర్భరమైన జీవితాలు గడుపుతూ వున్నారు.వీరికి నేటి వరకూ ప్రభుత్వాల్లనుండి ఎటువంటి,పెన్షన్స్,సంక్షేమ పథకాలు అంద లేదని అన్నారు.వీరికి ప్రభుత్వం నుండి పెన్షన్స్,పక్కా గృహాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ,మాలమహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన ఒంగోలులో జరుగనున్న మాలల సాంస్కృతిక కళా జాతరాలను కుటుంబ సమేతంగా వచ్చి,కళలను తిలకించి,కళా కారులను ప్రోత్సహించి,కార్యక్రమం ను జయప్రదం చేయవలసిందిగా పిలుపు నిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో పాకల అంబేద్కర్ యూత్,మాల పెద్దలు పాల్గొన్నారు.

## శీలంవారిపల్లి లో వైభవంగా నూతన విగ్రహ ప్రతిష్ట వేడుకలు

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం



మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): చంద్రశేఖరపురం మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ విమాన శిఖర గరుడ ధ్వజస్తంభ ప్రతిష్ట రాజగోపుర ప్రతిష్ట మహా పూర్ణహుతి కుంభ ప్రదక్షిణం జీవ కళావాహనం గోదర్శనం కుంభ దర్శనం కన్యాదర్శనం నీరజనం సర్వదర్శనం మహొత్సవ కార్యక్రమంలు ఘనముగా నిర్వహించారు వేదమంత్రాలు నడుము ప్రతిష్టాపన కార్యక్రమాలను ఆలయ ఉత్సవ కమిటీ దిగ్విజయంగా నిర్వహించింది వేద పండితులు వేదమంత్రాలు నడుమ పూజా



కార్యక్రమాలను టీటీడీ గోల్డ్ మెడలిస్ట్ శ్రీమాన్ నారాయణం వెంకట రమణ దీక్షితులు బృందంచే విజయవంతంగా పూర్తి చేశారు అదేవిధంగా గ్రామంలోని గ్రామస్తులు బంధుమిత్రులు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు సుప్రభాత సేవతో ప్రారంభించి వేద పండితులు నవగ్రహ పూజతో పాటు హొమాధి కార్యక్రమాలను నిర్వహించారు విగ్రహ ప్రతిష్ట రాజగోపుర ధ్వజస్తంభ ప్రతిష్ట మహొత్సవము ఘనంగా నిర్వహించారు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవము అంగరంగ వైభవంగా నాదస్వర మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా కంకణ ధారణ నూతన యజ్ఞోపవిత సమర్పణ జిలకర్ర బెల్లం మాంగళ్య ధారణ తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు భక్తులకు వేద ఆశీర్వచనాలు శేష వస్త్రాలు స్వామివారి ప్రసాదాలను అందజేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు విజయ దంపతులు కుమారుడు సాయి అభినయ్ భార్గవి దంపతులు గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం. ఆర్. ఎఫ్ తో
## ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నాం
## మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): సీఎం.ఆర్.ఎఫ్ తో రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. కొండపి నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆదివారం నాడు తూర్పునాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన విగ్రహ ప్రతిష్ట వేడుకలలో పాల్గొన్న నాయకులు





పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): చంద్రశేఖరపురం మండలం శీలం వారి పల్లి గ్రామంలో రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ జీవధ్వజ శిఖర ప్రతిష్ట కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కనిగిరి మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మరియు మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి కి గ్రామ ప్రజలు ఆలయ పెద్దలు స్వాగతం పలికారు వేద పండితులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు కుటుంబ సభ్యులు ఆలయ పెద్దలు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియు మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి లను శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## రిత్విక్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన కనిగిరి

## జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి ఎంపీపీ దంతులూరి ప్రకాశం



కనిగిరి రిపోర్టర్ జీ ప్రసాద్ రావు (శు భోదయంన్యూస్): కనిగిరి మండలం చాకిరాల గ్రామ నివాసస్తులు కళ్ళు రాఘవ రెడ్డి కుమారుడు రిత్విక్ రెడ్డి యాక్సిడెంట్లో మరణించిన విషయం తెలుసుకొని వెళ్లి మృతుదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో సూరసాని నర్సారెడ్డి రెడ్డి గంజి వెంకటేశ్వర్లు గొల్లపల్లి సర్పంచ్ నారాయణరెడ్డి మాజీ సింగల్ విండో డైరెక్టర్ కళ్ళు శ్రీను పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులు

## సద్వినియోగం చేసుకోవాలి.ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి




కనిగిరి, శుభోదయం న్యూస్: కనిగిరి నియోజకవర్గంలోని 20 మంది లబ్ధిదారులకు ఆదివారం అమరావతి గ్రౌండ్స్ లో రూ.15,58,643 లు విలువచేసే చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, అత్యవసర సమయాల్లో అప్పులు చేసి పలు ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స పొందిన బాధితులకు భరోసా కల్పించేందుకు రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న బాధితులను సీఎం చంద్రబాబు ఆదుకుంటున్నారన్నారు.

## పుష్కరీ లో చక్రస్నానం ఆచరిస్తున్న ఎంఎల్ఏ పోచారం..



బీర్కూర్, మండల రిపోర్టర్ (శు భోదయం న్యూస్): బీర్కూరు శివారులోని (తిమ్మాపూర్ )





తెలంగాణ తిరుమల దేవస్థానము (టీటీడీ) నందు జరుగుతున్న శ్రీలక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దశమ వార్షిక బ్రహ్మొత్సవాలలో భాగంగా ఈరోజు చివరిరోజు సందర్భంగా శ్రీవారు పుష్కరీలో చక్రస్నానం కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి. పోచారం శంభు రెడ్డి గారు, పోచారం సురేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు..స్వామి వారిని పుష్కరీ లో చక్ర స్నానం అనంతరం శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి పుష్కరీ లో దిగి స్నానం చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, భారీ ఎత్తున భక్తులు ఈ బ్రహ్మొత్సవాలలో పాల్గొన్నారు. అలాగేబాన్సువాడ గ్రామీణ మండలం కొల్లూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహొత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన కాసుల బాలరాజు.అనంతరం బాన్సువాడ పట్టణ కేంద్రంలోని గౌళిగూడలో నూతనంగా నిర్మించిన ఆలయంలో హనుమత్, శివ, రుక్మిణి విఠలేశ్వర, నంది, నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన మరియు ధ్వజ స్థంభ స్థాపన మహొత్సవం గత మూడు రోజుల నుండి పూజలు, యజ్ఞాలలో కన్నుల పండుగగా జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పోచారం శ్రీనివాసరెడ్డి, కాసుల బాలరాజుఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పెద్ద ఎత్తున హాజరైన బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,నాయకులు భక్తులు.

## జీవదన్ హై స్కూల్ ప్రైవేట్
## యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలి



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): అరకొరగా ఆట స్థలాలు,పత్త లేని ఫైర్ సేఫ్టిలు,అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధనస్పెషల్ తరగతులు,ఎగ్జామ్స్ పీజులు,గేమ్స్ పీజులు అంటూ అధికాపిజులు వాసులు చేస్తున్నారు.మండల విద్యాధికారికి వినతి పత్రం అందచేస్తున్న (బిసి. వి ఎస్) - (ఏ.ఐ.ఎస్.బి) విద్యార్థి సంఘాల నాయకులు దత్తు బైరాపూర్ రవీందర్ గౌడ్లింగంపేట్ : మండల కేంద్రంలో ఉన్న జీవదన్ హై స్కూల్ ప్రైవెట్ పాఠశాల యాజమాన్యం ఇష్టాను సారంగా వ్యవహారిస్తు విచ్చలవిడిగా అధికా పిజులు వాసులు ముందస్తు అడ్మిషన్స్ లు చేస్తున్నారని (బిసి. వి.ఎస్) బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తు (ఏ.ఐ.ఎస్.బి) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారుఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జీవదన్ హై స్కూల్లో అర్హులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేవడంతలేరని,కేవలం ఇంటర్,డిగ్రీ పాస్ పేయిల్ అయినా వారితోనే విద్యాబోధన కొనసాగిస్తునరాని వారు పేర్కొన్నారు.మరియు ఈ పాఠశాలలో పిల్లలు ఆడుకోవడానికి అరకొరగా ఆట స్థలాలు ఉన్నాయని,ఫైర్ సేఫ్టిలు, టాయిలెట్స్ ఏమాత్రం సారిగా లేవని వారు పేర్కొన్నారు.మరియు ఎగ్జామ్స్ పీజులు,గేమ్స్ పీజులు,స్పెషల్ తరగతులు అంటూ విద్యార్థుల తల్లీ,తండ్రుల దెగ్గర విచ్చలవిడిగా అధికా పీజులు వాసులు చేస్తున్నారని వారు అన్నారు.కావున వెంటనే ఈ జీవదన్ హై స్కూల్ యాజమాన్యం పై వెంటనే మండల విద్యాధికారి,జిల్లా విద్యాశాఖ అధికారూలు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులనూ కోరారు.లేని మా (బిసి.విఎస్) - (ఏ.ఐ.ఎస్.బి) విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ నూ జిల్లా (డి.ఈ.ఓ) ఆఫీస్ లను ముట్టడించగలమని వారు తెలిపారు.




## సనత్ నగర్ సి అండ్ డబ్ల్యూ, ఆర్ ఒ హెచ్ లో మహిళాదినోత్సవ వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న అసిస్టెంట్ కమిషనర్ ఎం శివగామి సెల్వి




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,( శుభోదయం న్యూస్) మార్చి09: సనత్ నగర్ రైల్వే కార్మికులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సి అండ్ డబ్ల్యూ , ఆర్ ఒ హెచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి ఎం శివగామి సెల్వి అసిస్టెంట్ కమిషనర్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు వస్తున్నారని రాబోయే రోజుల్లో కూడా ఇంకా అధికంగా ముందుకు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బయట ఉద్యోగం చేస్తూ ఇంట్లో ఒక తల్లిగా, భార్యగా,ఒక చెల్లిగా తమ భాద్యతలు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎమ్ ఇ, సి అండ్ డబ్ల్యూ, ఎస్ సి, ఎస్.మురళి, జె. ప్రేమలత, స్వప్నప్రియ, జ్యోతి, స్వాతి, లావణ్య, మరియు మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ నియోజకవర్గం అడ్డగుట్ట డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ "బస్తి బాట " కార్యక్రమం..

స్వాగతం పలికిన

సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొమ్మాటి శివకుమార్..





తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) మార్చి 09: సికింద్రాబాద్ నియోజక వర్గం, అడ్డగుట్ట డివిజన్ పరిధిలో గల కట్టెల మండి, ఇందిరా నగర్ "డి " కాలనీ, ఇందిరా నగర్ "సి" కాలనీ, శేష పహాడ్, ఏరియ లో "బస్తీ బాట " కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమము లో డ్రైనేజ్ సమస్యలు, మంచినీటి సమస్యలు, బోర్ సమస్యలు,ఇనుప కరెంటు స్థంబాలు, ఎలక్ట్రిసిటీ సమస్యలు, రోడ్ల సమస్యలు బస్తీ ప్రజలు తెలిపారు. గత పది సంవత్సరాల నుండి స్థానిక ఎమ్మెల్యే గాని, కార్పొరేటర్ గాని తమ సమస్యలు పట్టించుకోలేదని ప్రజలు చెబుతున్నారు. ఈ యొక్క సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరియు ప్రభుత్వం దృష్టికు తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆదం భరత్ కుమార్,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సృజన్ కుమార్, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు గణేష్ యాదవ్, తార్నాక డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ గౌడ్, బౌద్ధ నగర్ డివిజన్ అధ్యక్షుడు అనిల్ కుమార్, తార్నాక డివిజన్ అధ్యక్షులు బ్రహ్మాజీ, సీనియర్ నాయకులు ఈసన్న, మైనార్టీ సీనియర్ నాయకుడు షకీల్ ఖాన్, కేకేసి చైర్మన్ గంట రాజు సాగర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొమ్మాటి శివకుమార్, బోయిన్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమెర్, అబ్దుల్ నిసార్, ఎస్ శ్రీను, రవి, ఎ సంతోష్ యాదవ్, ఆంటోని, వెంకట్,రాజారాం, యాదుల్ల, అడ్డగుట్ట కమిటీ మెంబర్స్ మంద ప్రభాకర్, హరి, రమేష్, టిప్పు, వి. పోచయ్య, నదీమ్, రేవంత్, ఫహాద్, పహాన్, జబ్బర్, నభి, అడ్డగుట్ట కాంగ్రెస్ మహిళా నాయకులు దొమ్మాటి నాగమణి, లక్ష్మీ యాదవ్, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మమ్మ కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం అందజేత

## కందిమల్ల గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు




కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు (శుభోదయం న్యూస్): యాదాద్రి జిల్లా : రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన నోముల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కందిమల్ల గోపాల్ రెడ్డి,లక్ష్మమ్మ కుటుంబాన్ని పరామర్శించి10000 రూపాయల ఆర్థిక సహాయం అందించినారు.అనంతరం కందిమల్ల గోపాల్ రెడ్డి మాట్లాడుతూగ్రామంలో నిరుపేద కుటుంబాలకు కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి,సామాజిక కార్యకర్త నోముల యాదగిరి,మాజీ వార్డ్ మెంబర్ సుర్వి సతీష్,యువజన నాయకులు చిప్పలపల్లి రామచంద్రం,ముత్యాల శివ,నోముల నరసింహ సుర్వి నవీన్,నోముల సుదర్శన్, నోముల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణ



శుభోదయం న్యూస్, యాదాద్రి భువనగిరి జిల్లా: రామన్నపేట మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు ఆవరనలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ భారతరత్న,మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేత: మేడి హరికృష్ణ



శుభోదయం న్యూస్, యాదాద్రి భువనగిరి జిల్లా : రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామానికి చెందిన కట్టంగూరు సోమమ్మ కూతురు రాములమ్మ అనే తల్లి బిడ్డలు గత కొద్దిరోజుల నుండి ఏ పని చేయలేక నడవలేని స్థితిలో ఉన్న కుటుంబానికి ఈరోజు ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అద్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్యర్యంలో వారి కుటుంబానికి 25 కేజీల బియ్యంతో పాటు 14 రకాల నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలలో పెద్ద దిక్కు కోల్పోయిన వారి పరిస్థితిని గమనించి వారికి కనీసం 15 రోజులన్న వారికి కడుపునిండా అన్నం పెట్టే ప్రయత్నమే మా ఆసరా సంస్థ నిరంతరం కొనసాగిస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు,మంద మనోజ్,సింగారం శ్రీనివాసులు,అనసూర్య , భవ్య శ్రీ,పూజా,గుండు శంకరమ్మ,చిల్లా మధురవేణి పారిజాత,ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు అండగా మా ఊరు మహాలక్ష్మి గోండ్రియాల గ్రామాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా తీసుకోవాలి

### కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి



అనంతగిరి మండలం మార్చి 09. శుభోదయం న్యూస్: ఆడబిడ్డలకు అండగా మా ఊరు మహాలక్ష్మి కార్యక్రమాన్ని చుట్టడం ఎంతో అభినందనీయమని,రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు గొండ్రియాలను ఆదర్శంగా తీసుకోవాలని కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు.మండల పరిధిలోని గొండ్రియల గ్రామంలో మొదట జన్మించిన ప్రతీ ఆడ బిడ్డ పేరుమీద ఆర్థిక సహాయాన్ని అందజేయాలని ఉద్దేశంతో గ్రామస్తులంతా కలిసి మన ఊరు మహాలక్ష్మి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.దీనిలో భాగంగా జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మన ఊరు మహాలక్ష్మి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మొదటగా గ్రామంలోని ఆర్థిక ఓ ఆడబిడ్డకు సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడుపులో ఉన్నది ఆడపిల్ల అని తెలియగానే భ్రూణహత్యలు,పెళ్లికెదిగిన ఆడబిడ్డ భారమవుతుందని తల్లిదండ్రుల ఆవేదనలు పడుతున్న తరుణంలో ఊరంతా



చందాలు వేసుకొని మా ఊరి మహాలక్ష్మి ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆడబిడ్డలకు అండగా ఉండటం ఎంతో అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు యడ్లపల్లి రామారావు,కలకొండ బుచ్చిరాములు,భట్ట వలరాజు,మాగి కనకయ్య,మెటికల నాగేశ్వరరావు,నెల్లూరి నరేష్,పోస్ట్ రమాదేవి,ఏపూరి బ్రహ్మం,ఏపూరి ముత్యాలరావు,చుంచు లక్ష్మి,ఏపూరి ఉపేందర్,ఆదిమళ్ళ రాంబాబు,దారెల్లి వేణు,నెల్లూరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలు సేవ కార్యక్రమాలు చేస్తున్న మహిళలను సన్మానించిన ఫైట్ ఫర్ సొసైటీ నిర్వహకులు మద్దెల దినేష్

### మహిళల హక్కులకై పోరాడాలి, అన్ని రంగాలలో మహిళలు ముందు ఉండాలి



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాలలో మహిళలు సాధించిన విజయాలకు గుర్తుగా, వారిని గౌరవించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ఇందులో భాగంగా రామగుండం తబితా ఆశ్రమంలో పలు రంగాలలో సేవలందిస్తున్న గౌరవ మహిళలకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో రాత్రి జిల్లా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి సన్మానించడం జరిగింది.అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం అనేది, ఒక వేడుక కంటే ఎక్కువ ఇది ప్రతి మహిళలో దాగి ఉన్న శక్తిసామర్థ్యాల జ్ఞాపకం అని అన్నారు. మన దేశంలో మహిళా




వ్యవస్థాపకులు కేవలం వ్యాపారాలను మాత్రమే కాకుండా, భవిష్యత్తు కూడ రూపొందిస్తున్నారు. నేడు కొత్త వ్యాపార రంగంలో కానీ ఇతర రంగాలలో కాని అడుగుపెడుతున్న తరుణంలో ప్రతి దాంట్లో ప్రస్తుతం నలుగురు వ్యక్తులలో ఒకరు స్త్రీ ఉండడం గమనార్హం, గర్వించదగ్గ విషయం. ఇది కేవలం గణాంకాల కోసం చెప్పుకునే సంఖ్య కాదని, వారు సొంతంగా నిలపడుతున్నారనె దానికి నిదర్శనం అన్నారు.మహళలు పురోగతి సాధించాలంటే ఒంటరి ప్రయత్నం కాకుండా, సమిష్టిగా కృషి చేయాల్సి ఉంటుందన్నారు.ఇది వ్యవస్థాగత




అడ్డంకులను ఛేదించడానికి, ఆర్థిక, వృత్తిపరమైన అభివృద్ధికి, స్త్రీ సామర్థ్యాన్ని గుర్తించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.నిజమైన సాధికారత పని ప్రదేశానికంటే ఉత్తమంగా ఉంటుందని, మహిళలను నాయకులుగా,ఆవిష్కర్తలుగా, సమాజంలో మార్పు తీసుకొచ్చేవారిగా అభివృద్ధి చెందలన్నారు. దీనికోసం మహిళా దినోత్సవం నుంచే పాటు పడాలనిపిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ, దార శుశిల, రామ, స్వప్న, అబ్బోజు శ్రీదేవి, అన్నపూర్ణ, కంది సుజాత, శిరీష, సునీత, విమల తస్లీ, అనంతమ్మ, కవిత, రజిత, శ్రీదేవి, తో పాటు వై. లెనిన్, గంగరపు ప్రసాద్, మానస్ కుమార్, ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు శ్యాంసుందర్ గారి కుటుంబానికి కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



గూడూరు రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) గూడూరు శ్యాంసుందర్ భార్యగారైన గూడూరి సుశీల దేవి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషాద ఘటన తరువాత, వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు తెలుసుకున్న రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, ఈ సమస్యలో పరిష్కారంలో తన సహకారం ఉండాలని ఆలోచించి కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల సాగర్ కి తెలియజేశారు.కందుల సాగర్ వెంటనే స్పందించి, తనవంతు సహాయం అందించాలని నిర్ణయించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి సహాయం చేయడానికి, కందుల సాగర్ 5000 రూపాయల చెక్‌ను అందించారు. ఈ చర్యతో ఆయన తన అనుబంధిత సామాజిక బాధ్యతను మరింత పటిష్టం చేసారు. కందుల సంధ్యారాణి మాట్లాడుతూ కందుల సాగర్ తన వ్యక్తిగత షెడ్యూల్‌ను మార్చుకొని కరీంనగర్ నుండి వచ్చినారు. ఆయన సహాయం నిజంగా అర్థవంతంగా ఉండింది. ఆయన అందించిన ఈ సాయం ఆ కుటుంబానికి గొప్ప ఉపకారంగా నిలుస్తుంది అని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ విధంగా, కందుల సాగర్ తన ఉదారతతో మరియు తక్షణ స్పందనతో ప్రజల హృదయాలలో మరింత స్థానం సంపాదించుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల్ అధ్యక్షులు కోడూరి రమేష్ ,గుండబోయిన భూమయ్య ట్రస్ట్ సభ్యులు, బండారి అమర్, అవునూరి సురేష్, ఎర్రోజు సాయి కృష్ణ, శనిగరపు సతీష్, ప్రేముల పవన్ లు పాల్గొన్నారు.

## ప్రముఖ సినీనటి, మాజీ ఎంపీ జయప్రద కుటుంబానికి ఎమ్మెల్యే దంపతుల పరామర్శ




రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి,(శుభోదయం న్యూస్) ప్రముఖ సినీ నటి, మాజీ ఎంపీ జయప్రద గారి సోదరుడు రాజా బాబు ఫిబ్రవరి 27, 2025న హైదరాబాద్‌లోని తన నివాసంలో మధ్యాహ్నం అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు.రాజా బాబు గారి మరణ వార్త తెలుసుకున్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు ఆయన సతీమణి మనాలి ఠాకూర్ దంపతులు రాజా బాబు గారి




దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు రాజా బాబు గారి చిత్రపటానికి పూలమాల వేసి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం రాజా బాబు గారి మరణం తో విషాదంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.

## భారత విప్లవ ఉద్యమ నేత కామ్రేడ్. రాయల సుభాష్ చంద్ర బోస్ ఆశయాలని కొనసాగిద్దాం




రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) విప్లవ మేధావి ప్రతిఘటన ఉద్యమ దళపతి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న 9వ వర్ధంతి సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ. పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో కామ్రేడ్ రవన్న చిత్రపటానికి పూలమాలలు వేసి




నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ.. జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ ఖమ్మం జిల్లా పిండిపోలు గ్రామంలో పుట్టి విద్యార్థి దశలోనే తిరుమలాయపాలెం మండలంలో భూస్వాములకు. పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు.ఈ దేశంలో ఉన్నటువంటి అర్ధ వలస అర్ధ భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించి ఆ స్థానంలో వ్యవసాయక విప్లవాన్ని ఇరుసుగా చేసుకుని కార్మిక వర్గ నాయకత్వాన నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని భావించి అందుకు దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాయే సరియైన మార్గమని అది ప్రతిఘటన ఉద్యమ సిద్ధాంత అవగాహనతోనే వీలవుతుందని 1968లో అజ్ఞాతంలోకి వెళ్లాడని గోదావరి లోయ పరివాహ ప్రాంతంలో ఆత్మరక్షణ దళాలు ఏర్పాటు చేసి ఆ దళాలకు అధిపతిగా ఉంటూ పేదలకు లక్షలాది ఎకరాలు భూములు పంచడం జరిగిందన్నారు. ఆనాడు పార్టీలో అతివాదులకు. అవకాశవాదులకు. చీలిక వాదులకు. వ్యతిరేకంగా పార్టీని ఆయన జీవితాంతం సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ గానే ఐక్యంగా పార్టీని కాపాడారని అంతేకాదు దేశంలో ప్రజలు ఎదుర్కొన్నటువంటి సమస్యలు పరిష్కారం కావాలంటే పార్టీకి ప్రజా సంఘాలు ఉండాలని ప్రజా సంఘాలు పెట్టి ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి విద్యా, వైద్యం, పంటలకు గిట్టుబాటు ధరలు, ఫీజు రియంబర్స్మెంట్, కార్మిక సమస్యలు, భూ సమస్యలు, తాగు, సాగునీటి కోసం, ప్రాజెక్టుల నిర్మాణం కోసం అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు.కామ్రేడ్ రవన్న ఎంచుకున్న కర్తవ్యాన్ని పరిపూర్తి చేయటం కోసం. కామ్రేడ్ రవన్న పోరాట స్ఫూర్తితో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించినప్పుడే ఆయనకు మన అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ,సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు చిలుక శంకర్,ఈదునూరి రామకృష్ణ, ఐ రాజేశం, డి.బుచ్చమ్మ,ఎం కొమరయ్య, చింతల శేఖర్, ఎడ్ల రవికుమార్, ఐ సాంబయ్య,లక్ష్మి, పద్మ ,శ్రీనివాస్, సంతోష్.తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



తెలంగాణ స్టేట్ బ్యూరో కే రామారావు (శుభోదయం న్యూస్) : వరంగల్ పోలీస్ ఎవర్ విక్టోరియస్‌ని, ఇక్కడ పనిచేయడం సంతృప్తినిచ్చిందని బదిలీపై వెళ్ళుతున్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ పై వెళ్ళుతున్న అంబర్ కిషోర్ ఝూ తో పాటు, సిఐడి ఎస్పీగా బదిలీ అయిన ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్‌ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఆదివారం ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, బదిలీపై వెళ్ళుతున్న అంబర్ కిషోర్ ఝూ తో పాటు డిసిపి రవీందర్‌లను పుష్పగుచ్చాలు అందజేసి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ వరంగల్ జిల్లాతో ఆరు సంవత్సరాల అనుబంధం వుందని, ఒఎస్డీగాను, ఎస్పీగా ఇక్కడే పనిచేయడంతో పోలీస్ కమిషనర్‌గా కుడా వరంగల్‌లో పనిచేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని. నేరస్థులను పట్టుకోవడం వరంగల్ పోలీసులు దిట్టయని, ఎలాంటి పని అయిన దానిని విజయవంతంగా పూర్తి చేయడంలో వరంగల్ పోలీసుల ప్రత్యేకతని, రాణిరుద్రమ దేవి పాలించిన ఈ నెలపై పనిచేసినందుకు నేను గర్వపడుతున్నాని పోలీస్ కమిషనర్ తెలిపారు. డిసిపి రవీందర్ మాట్లాడుతూ ఈస్ట్‌జోన్ డిసిపిగా పనిచేయడం సంతృప్తి కలిగించిందని, ఇక్కడి అధికారులు, సిబ్బంది సమన్వయంతో చెయడం ఇక్కడి పోలీసుల ప్రత్యేకతని డిసిపి తెలిపారు.పూల వాహనంలో అంబర్ కిషోర్ ఝూకు ఘనంగా వీడ్కోలుబదిలీపై వెళ్ళుతున్న పోలీస్ కమిషనర్ కమిషనర్ అంబర్ కిషోర్‌ను సుందరంగా పూలతో అలంకరించిన పోలీస్ వాహనాన్ని డిసిపి స్థాయి నుండి కానిస్టేబుల్ వరకు త్రాడుతో వాహనాన్ని లాగుతూ గౌరవంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమర్, ఏఎస్పీ చ్కెతన్య, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు, ఏసిపిలు,ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ మరియు పరిపాలన విభాగం సిబ్బంది పాల్గోన్నారు.

శుభోదయం

సంపాదకీయం

## టారీఫ్ లా. ట్రంప్ టార్గెట్ లా!

### (విశ్లేషణ)

ఏప్రిల్ 2 నుంచి అమెరికా ప్రతీకార భారీ సుంకాల భారం మోయనున్న దేశాల్లో భారత్ కూడా ఉంది. ఇవి టారిఫ్‌లని చెప్పడం కన్నా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పెట్టుకున్న టార్గెట్‌లుగా భావించక తప్పదు. ఏయే దేశాలు అమెరికా దిగుమతులపై భారీగా సుంకాలు విధించాయో ఆయా దేశాలనే లక్షంగా పెట్టుకుని భారీగా సుంకాలు విధింపునకు పాల్పడ్డారు. ఇంతవరకు అమెరికా సంపదనంతా వారు దోపిడీ చేశారన్న వ్యతిరేక అభిప్రాయం ట్రంప్ మనసులో నాటుకుంది. అందుకనే మిత్రదేశాలన్న విచక్షణ లేకుండా సుంకాల వేటు విధించారు. ట్రంప్ ఇదివరకు మొదటిపాలనలో భారత్ పట్ల చాలా మిత్రత్వం చూపించారు. ప్రధాని మోడీ తనకు ఆత్మీయుడని సంబోధించారు. కానీ రెండవసారి అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టాక తాను ఫక్తు వ్యాపారస్థుడినే అన్నట్టు మీ ఇంటికి వస్తే ఏమిస్తావు? అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారు. ప్రధాని మోడీ గత నెల అమెరికా పర్యటనలో ట్రంప్‌తో సుంకాల సమస్య ప్రస్తావించినప్పుడు ట్రంప్ ఏమాత్రం మెత్తపడలేదు. మీరెంత సుంకం విధిస్తే మేమూ అంత విధిస్తాం అని తేల్చేశారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 2 నుంచి అమెరికా ప్రతీకార సుంకాల వల్ల భారత్‌కు ఏటా 700 కోట్ల డాలర్ల (61 వేల కోట్లు ) వరకు నష్టం తప్పదని అంచనాలు వెలువడుతున్నాయి. భారత్ నుంచి అమెరికాకు ముఖ్యంగా దిగుమతి అయ్యే వాటిలో ముత్యాలు, రంగురాళ్లు, ఔషధాలు, ఆహార ఉత్పత్తులు ఉన్నాయి. అలాగే అమెరికా నుంచి భారత్‌కు దిగుమతయ్యే వాటిలో ఎలక్ట్రికల్ మెషినరీ పరికరాలు, అణు రియాక్టర్లు యంత్రాలు, ఖనిజ ఇంధనాలు చమురు, లెన్సులు, మైక్రోస్కోపులు, వైద్య పరికరాలు ఉన్నాయి. అయితే అమెరికా ప్రతీకార సుంకాల కారణంగా భారత్‌లో కొన్ని రంగాలు ప్రభావితం కానున్నాయి. రసాయనాలు, లోహ ఉత్పత్తులు, ఆభరణాలు అత్యధికంగా ప్రభావితమవుతాయని, ఆటోమొబైల్స్, ఔషధాలు, ఆహార ఉత్పత్తులపై కూడా ప్రభావం పడుతుందని అంచనా వేస్తున్నారు. మన దేశానికి అమెరికానుంచి దిగుమతయ్యే 8562 ఉత్పత్తుల్లో 6500 వస్తువులపై 10 శాతం కంటే తక్కువ సుంకాలే ఉన్నాయని, 8400 ఉత్పత్తులపై 20 శాతం కంటే తక్కువ సుంకాలే అమలవుతుండగా, 216 ఉత్పత్తులపై అసలు సుంకాలే లేవని ఆర్థిక నిపుణులు వివరిస్తున్నారు. ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడు అయినప్పుడు భారత్ నుంచి 761 మిలియన్ డాలర్ల స్టీల్, 382 మిలియన్ డాలర్ల అల్యూమినియం దిగుమతులపై వరుసగా 25 శాతం, 10 శాతం వరకు సుంకాలు విధించారు. దీనికి ప్రతిగా 2019లో భారత్ ప్రభుత్వం 28 అమెరికా ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను విధించింది. ఈసారి కూడా ట్రంప్ అధికారం చేపట్టగానే మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే స్టీల్, అల్యూమినియంపై 25 శాతం సుంకం విధించారు.దీనివల్ల అమెరికాకు స్టీల్, అల్యూమినియం ఉత్పత్తుల ఎగుమతుల్లో 5 నుంచి 10 శాతం వరకు తగ్గుదల కనిపించవచ్చని భావిస్తున్నారు. అమెరికా నుంచి లగ్జరీ కార్లు, హైఎండ్ బైకులు, ఎలెక్ట్రానిక్స్, సోలార్ సెల్స్, కెమికల్స్, బోర్బన్ విస్కీ వంటి విలాస వస్తువులు ఎక్కువగా మనకు దిగుమతి అవుతుంటాయి. ఈ ఉత్పత్తులపై సుంకాల తగ్గింపును భారత్ కోరుతోంది. భారత్ అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ) ఉన్నప్పుడు ఇవి విరివిగా అమ్ముడవుతుండేవి. ఈ ఒప్పందంపై అమెరికాతో కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రి పీయూష్ గోయల్ ప్రస్తుతం చర్చలు జరుపుతున్నారు. స్టీల్, అల్యూమినియం పై మార్చి 12 నుంచి అమెరికా విధించనున్న భారీ సుంకాలను తగ్గించాలని గత నెల ట్రంప్‌ను మోడీ అభ్యర్థించినా ఫలించలేదు. అయితే ఈలోగా ఏయే ఉత్పత్తులపై సుంకాలు తగ్గించడానికి వీలవుతుందో ఒక జాబితా భారత్ తయారు చేసింది. ఈ జాబితాలో లగ్జరీ కార్లు, ఎలెక్ట్రానిక్స్, సోలార్ సెల్స్, కెమికల్స్ తదితర వస్తువులు ఉన్నాయి.అమెరికా విధించిన భారీ సుంకాలకు ప్రతిగా చైనా, కెనడా అమెరికా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తున్నట్టు హెచ్చరించాయి. కానీ ఈ విధమైన ప్రతీకార ధోరణి కాకుండా అమెరికాతో ద్వైపాక్షిక చర్చల ద్వారానే సుంకాల సమస్యను పరిష్కరించుకోడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఎందుకంటే అమెరికాయే భారత్‌కు భారీ ఎగుమతుల మార్కెట్. 2024 ఆర్థిక సంవత్సరంలో భారత్ అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం విలువ మొత్తం 119.7 బిలియన్ డాలర్లు కాగా, ఇందులో భారత్ నుంచి అమెరికాకు అయ్యే ఎగుమతుల విలువే 77.51 బిలియన్ డాలర్ల వరకు ఉండడం గమనార్హం.కానీ ఆటోమొబైల్‌పై భారత్ 100 శాతం కన్నా ఎక్కువగానే టారిఫ్‌లు విధించారని ట్రంప్ పదేపదే ఎత్తిపొడుస్తున్నారు. బుధవారం కాంగ్రెసేషన్ సమావేశంలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించారు. వాస్తవాలను పరిశీలిస్తే అమెరికా నుంచి వచ్చే దిగుమతులు చాలా వాటిపై భారతీయ సుంకాలు ఎక్కువగానే ఉన్నాయి. ఈ ఎక్కువ సరాసరిన 6.5 శాతం వరకు కనిపిస్తోంది. అయితే ఆటోమొబైల్‌పై టారిఫ్ కోత విధిస్తే ట్రంప్‌కు సంతృప్తి కలగవచ్చు. జపాన్, కొరియా, ఆసియాన్ దేశాలతో ఇదివరకు భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పాటించింది. దాని వల్ల స్వదేశీ పరిశ్రమలకు ఎలాంటి దెబ్బ కలగలేదు. అదే విధంగా ఒక ఒప్పందం ప్రకారం టారిఫ్ కోతలను అమెరికాకు ఆఫర్ చేస్తే మనపై టారిఫ్‌ల భారం కొంతవరకు తగ్గవచ్చు. అయితే అమెరికా మాదిరిగా అన్ని దేశాలకు ఈ వెసులుబాటు వర్తింప చేయడం భారత్‌లోని స్వదేశీ పరిశ్రమలకు నష్టం కలిగే పరిస్థితి ఏర్పడుతుంది.

# భారతదేశ సుంకాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ మరోసారి హాట్ కామెంట్స్..!

భారతదేశం, అమెరికా మధ్య సుంకాల సమస్య రోజురోజుకూ జటిలం అవుతోంది. భారతదేశం సుంకాలను తగ్గించడానికి అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం (మార్చి 7) కీలక ప్రకటన చేశారు.సుంకాలకు సంబంధించి భారతదేశం %-% అమెరికా మధ్య ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి. దాని గురించి ఇంకా వివరణాత్మక సమాచారం వెల్లడి కాలేదు.ఈ ఏడాది చివరి నాటికి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంను ఖరారు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య ఒప్పందం కుదిరింది. దీనికి సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయి. ఏదీ ఖరారు కాలేదు. రెండు దేశాలకు వాటి స్వంత ప్రయోజనాలు ఉన్నాయి. భారతదేశం తన ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ముందుకు తీసుకువెళుతుంది. దీనికి సంబంధించి చర్చ కొనసాగుతోంది.ఇందుకు సంబంధించి, కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ఇటీవల అమెరికాను సందర్శించారు. అక్కడ సుంకాలకు సంబంధించి చర్చలు జరిగాయి. అయితే, టారిఫ్‌పై తుది ఫార్మాట్ ఏమిటనే దానిపై ఇంకా ఏమీ ఖరారు కాలేదు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల ప్రకారం ఆస్ట్రేలియా, యుఎఇ, స్విట్జర్లాండ్, నార్వే సహా ఇతర దేశాలపై భారతదేశం ఇటీవల సుంకాలను తగ్గించింది. %ఖఖ% , యూరోపియన్ యూనియన్‌తో కూడా ఇలాంటి చర్చలు జరుగుతున్నాయి. అమెరికాతో చర్చలు కూడా ఈ





సందర్భంలోనే జరుగుతున్నాయి.ఏప్రిల్ 2, 2025 నుండి అమెరికా కంటే ఎక్కువ పన్నులు వసూలు చేసే అన్ని దేశాలపై పరస్పర సుంకాలు విధిస్తామని డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు అమెరికన్ తయారీని పెంచుతాయని, ఉపాధిని పెంచుతాయని ట్రంప్ అన్నారు. ట్రంప్ మాట్లాడుతూ, "ఆర్థిక, ఆర్థిక, వ్యాపార దృక్కోణంలో ప్రపంచంలోని దాదాపు ప్రతి దేశం చేత పూర్తిగా మోసపోయామని, కెనడా, మెక్సికో, తరువాత మీరు నేరుగా లైన్ లో వెళ్ళండి. భారతదేశం చాలా ఎక్కువ సుంకాలు విధిస్తుంది. భారతదేశంలో ఏమీ అమ్మలేని పరిస్థితి. ఇది దాదాపుగా పరిమితం చేసేది." "అయితే సుంకాలపై భారత్ పునరాలోచనలో పడిందన్నారు ట్రంప్. సుంకాలపై మన గళం గట్టిగా వినిపిస్తుండడంతో.. భారత్ కూడా ఇప్పుడు సుంకాలు తగ్గించేందుకు సిద్ధమైందన్నారు ట్రంప్.

# ప్లీజ్ పాత విషయాలు మర్చిపోదాం.. కొత్తగా మొదలు పెడదాం.. భారత్ శరణుజొచ్చిన చైనా

: క్షవరం అయితేనే వివరం అర్థమవుతుంది. ఇప్పుడు ఈ సామెత చైనాకు అవగతం అయింది. భారత్ తో పెట్టుకుంటే ఏం జరుగుతుందో.. భారత్ తో గెలుక్కుంటే ఏమవుతుందో అర్థమైంది. అందువల్లే భారతదేశ శరణు జొచ్చింది. జరిగిందేదో జరిగిపోయింది.. ప్లీజ్ మమ్మల్ని క్షమించండి.. ఇకపై కలిసి పని చేద్దామని భారత్ కు స్నేహ హస్తాన్ని చాచింది.



చైనాలో ఇంత మార్పు రావడానికి కారణం డోనాల్డ్ ట్రంప్. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ట్రంప్ దూకుడుగా వెళ్తున్నారు. సుంకాల పేరుతో ప్రపంచ దేశాలకు చుక్కలు చూపిస్తున్నారు. ఇందులో ఏ దేశానికి కూడా ట్రంప్ మినహాయింపు ఇవ్వడం లేదు. పైగా మినహాయింపు అడిగితే గుడ్లు ఉరిమి చూస్తున్నారు. వేదికల మీదనే తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇలా ట్రంప్ ఆగ్రహానికి గురైన దేశాలలో చైనా కూడా ఒకటి. చైనా మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించినప్పటికీ.. అంతిమంగా తలవంచక తప్పలేదు. తలొగ్గక తప్పలేదు.. చైనా అమెరికాతో వాణిజ్యాన్ని కొనసాగిస్తుంటుంది. భారత్ తో ఇబ్బందులు ఉన్నప్పటికీ.. అనేక రకాల వాణిజ్య కార్యకలాపాలకు భారత్ ను చైనా వాడుకుంటున్నది. తద్వారా విలువైన విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జిస్తుంది. అయితే గత కొంతకాలంగా చైనాపై భారత ప్రభుత్వం ఉక్కు పాదం మోపిన నేపథ్యంలో.. చైనా అమెరికా మీద ఎక్కువగా ఆధారపడటం మొదలుపెట్టింది. అమెరికాలోని వస్తు ఉత్పత్తి తగ్గడంతో అనివార్యంగా చైనా మీద ఆధారపడింది. అయితే ఇప్పుడు ట్రంప్ అమెరికా పునర్నిర్మాణం అంటూ హంగామా చేస్తున్న నేపథ్యంలో చైనాకు ఇబ్బందికర వాతావరణ ఏర్పడింది. ఒకవేళ అమెరికాలో తయారీ పరిశ్రమలు మునుపటిలాగా పనిచేస్తే చైనాకు ఇబ్బందులు తప్పవు. పైగా చైనా ఇతర దేశాలకు చేసే ఎగుమతుల మీదే ఆధారపడి ఉంది. అలాంటప్పుడు చైనాకు బలమైన సపోర్ట్ కావాలి. బలమైన దేశం అండగా ఉండాలి. అందువల్లే పాత పగలను మరిచిపోయి చైనా భారత్ శరణు జొచ్చింది.

భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని..

మొన్నటివరకు భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని చైనా చూసింది. గాల్వన్ లోయలో కవ్వింపు చర్యలకు పాల్పడింది. అరుణాచల్ ప్రదేశ్ లో కొన్ని గ్రామాలను తన భూభాగంలో ఉన్నట్టు చూపించింది. అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు గ్రామాలను ఆక్రమించడానికి రకరకాల ప్రయత్నాలు ప్రారంభించింది. సరిహద్దు ప్రాంతాల్లో ఏకంగా కొత్త గ్రామాలను సృష్టించింది. అయితే అటువంటి చైనా ఇప్పుడు భారతదేశంలో స్నేహ హస్తాన్ని చాచింది. ట్రంప్ ప్రభుత్వం టారిఫ్ లను పెంచడంతో చైనాకు చిక్కులు తప్పేలా కనిపించడం లేదు. దీంతో భారత వైపు స్నేహ హస్తాన్ని చాచింది. సహకరించుకుందామంటూ పిలుపునిచ్చింది. చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యీ దీనికి సంబంధించి ఒక కీలక ప్రకటన చేశారు.." రెండు దేశాలు పరస్పరం అభివృద్ధి చెందాలి. ఒకరికొకరు సహకరించుకోవాలి. అది ఉమ్మడి లక్ష్యంగా ఉండాలి. పోరాడుతూ ఉండడం కంటే.. పరస్పరం సహకరించుకోవడం ఉత్తమమని" వాంగ్ యీ పేర్కొన్నారు. మరోవైపు ఈ వ్యాఖ్యల పట్ల కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ సానుకూలంగా స్పందించారు. " మా దేశం ఇంకొకరితో శత్రుత్వాన్ని కోరుకోదు. పక్క దేశాన్ని నాశనం చేయాలని అనుకోదు. మాకు కావాల్సింది స్నేహం.. పరస్పర సహకారం.. ఇప్పటికైనా చైనా గుర్తించింది.. దానికి సంతోషమని" జై శంకర్ వ్యాఖ్యానించారు. అయితే టారిఫ్ లను ఒక్కో దేశంపై ఒక విధంగా ట్రంప్ విధిస్తున్నారు. మరి చైనా విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# ముంచుకొస్తున్న గడువు.. తేలని అభ్యర్థులు

**ముగియనున్న ఎంఎల్ఎ కోటా ఎంఎల్‌సి ఎన్నికల నామినేషన్ గడువు ఇంకా అభ్యర్థులనుఖరారు చేయని ప్రధాన పార్టీలు ఏ క్షణాన్నయినా నలుగురు అభ్యర్థులను ప్రకటించే అవకాశం**

**ఎంఎల్‌సి బరిలో ఇద్దరు బిఆర్ఎస్ అభ్యర్థులు**

హైదరాబాద్: రాష్ట్రంలో ఎంఎల్ఎ కోటా ఎంఎల్‌సి ఎన్నికల నామినేషన్ల దాఖలు గడువు సోమవారం(మార్చి 10)తో ముగియనున్నది. ఇప్పటివరకు అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ కోటా ఎంఎల్‌సి అభ్యర్థులను ఖరారు చేయలేదు. తాజా రాజకీయ పరిణామాలు, ఎంఎల్ఎల సంఖ్య బలాన్ని పరిశీలిస్తే ఈ ఎన్నికల్లో నాలుగు సీట్లను అధికార కాంగ్రెస్, ఒక స్థానం ప్రతిపక్ష బిఆర్ఎస్ దక్కించుకునే అవకాశం ఉంది. కాగా, నామినేషన్ దాఖలు గడువు సమీపిస్తున్న నేపథ్యం లో కాంగ్రెస్ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఇప్పటికే పలువురు అభ్యర్థుల ఖరారు చేసినట్లు తెలుస్తోంది. నాలుగు ఎంఎల్‌సి స్థానాలు దక్కే అవకాశం ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం కెసి వేణుగోపాల్,మీనాక్షి నటరాజన్ తదితరులతో సిఎం ఆదివారం ఉదయం ఫోన్‌లో సంప్రదింపులు జరిపిన తరువా త ఏ క్షణాన్నయినా అభ్యర్థులను ప్రకటించే అవకాశాలున్నాయి. ఎంఎల్ఎ కోటా ఎంఎల్‌సి ఎన్నికలలో బిఆర్ఎస్ తరపున ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంది. బిఆర్ఎస్‌కు ఉన్న సంఖ్యాబలం ప్రకారం ఒక ఎంఎల్‌సి సీటు వస్తుంది. కానీ రెండో అభ్యర్థిని నిలబెట్టాలం టే పార్టీని వీడి వెళ్లిన ఎంఎల్ఎలు కూడా బి ఆర్ఎస్ రెండో అభ్యర్థికి ఓటు వేయాల్సి ఉంటుంది. అయితే ఒక అభ్యర్థి ఇప్పటికే పార్టీ అధిష్టానం ఖరారు చేసినట్లు సమాచారం. రెండో అభ్యర్థిపైనా అధినేత కెసిఆర్ కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఆదివారం మధ్యాహ్నం వరకు ఇద్దరు అభ్యర్థుల పేర్లను ప్రకటించనున్నట్లు సమాచారం. బిఆర్ఎస్ పార్టీ మొత్తం 39 సీట్లు గెలుచుకుంది. ఆ తర్వాత కంటోన్మెంట్ బై ఎలక్షన్స్ వల్ల అక్కడ సీటును కోల్పోయింది. మిగిలిన 38 మందిలో పదిమంది ఎంఎల్ఎలు పార్టీని వీడి




కాంగ్రెస్‌లో చేరారు. ప్రస్తుతం గులాబీ పార్టీకి 28 మంది ఎంఎల్ఎలు ఉన్నారు. పార్టీని వీడిన వారందరూ అధికార పార్టీకి మద్దతు ఇస్తారా..? లేక తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ మళ్లీ సొంత పార్టీకి అండగా నిలుస్తారా..? అన్న దానిపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రాథమికంగా ఒక ఎంఎల్‌సి స్థానంలో మాత్రం సత్యవతి రాథోడ్‌కు మళ్లీ అవకాశం కల్పించనున్నట్లు తెలిసింది. బిసి వాదంపై చర్చోపచర్చలు నడుస్తున్న నేపథ్యంలో దాసోజు శ్రవణ్ లేదా సీనియర్ జర్నలిస్టు టంకశాల అశోక్‌లలో ఒకరికి అవకాశం దక్కవచ్చన్న ప్రచారం జరుగుతోంది.

మార్చి 29 నాటికి ముగియనున్న ఎంఎల్‌సిల పదవీకాలం

రాష్ట్రంలో మార్చి 29 నాటికి ఐదుగురి ఎంఎల్‌సిల పదవీకాలం ముగియనుంది. పదవీకాలం ముగిసే వారిలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ స్థానాలకు ఈనెల 20న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్నది. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుదని ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌లో పేర్కొంది.

## సిరియాలో మారణకాండ - 1000మంది మృతి



బీరుట్ (సిరియా) : సిరియాలో మళ్లీ భయంకరమైన మారణకాండ జరిగింది. గత రెండు రోజులుగా సిరియా ఘర్షణలతో అట్టుడికిపోతుంది. ఈ ఘర్షణల్లో 1000మంది మరణించారు. మాజీ అధ్యక్షుడు బషర్ అల్-అసద్ మద్దతుదారులు, ప్రభుత్వ భద్రతా దళాల మధ్య ఘర్షణ రాజుకుంది. ఇరు వర్గాల మధ్య ప్రతీకార దాడుల్లో భారీగా ప్రాణ నష్టం జరిగింది. అసద్ మద్దతుదారులు జాబ్లే నగరంలో భద్రతా సిబ్బందిని హత్య చేయడంతో ఘర్షణలు చెలరేగాయి. గత శుక్రవారం నుంచి ప్రభుత్వ దళాలు భారీ స్థాయిలో అసద్ తెగకు చెందిన అలావైట్లు అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రతీకార దాడులకు దిగాయి. అలవైట్‌లను ఊచకోత కోశారని స్థానికులు చెప్పారు. అయితే మాజీ అధ్యక్షుడు అసద్ మద్దతుదారులు, ప్రభుత్వ భద్రతా దళాల మధ్య జరిగిన ఘర్షణల కారణంగా దాదాపు 1000 మంది మరణించగా, వీరిలో 750 మంది పౌరులు ఉన్నట్టు స్థానిక మీడియా సంస్థల సమాచారం. దీంతో సిరియా మారణహోమంగా మారింది. మృతదేహాలు నడివీధుల్లో చెల్లాచెదురుగా పడి ఉన్నాయని స్థానికులు తెలిపారు. బ్రిటన్‌కు చెందిన సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ ప్రకారం. ప్రభుత్వ భద్రతా బలగాలకు చెందిన 125 మందితోపాటు అసద్‌కు మద్దతుగా పోరాడిన 148 మంది ప్రాణాలు కోల్పోయారు. తీరప్రాంత నగరం లటాకియా చుట్టుపక్కల ప్రాంతాలలో విద్యుత్ , తాగునీటిని నిలిపివేశారని, బేకరీలను మూసివేశారని అబ్జర్వేటరీ వెల్లడించింది. ఇదిలాఉండగా.. 14 ఏళ్ల సిరియా సంక్షోభంలో ఇది భయంకరమైన మారణకాండ అని యుద్ధ నియంత్రణ సంస్థ ఒకటి పేర్కొంది. అసద్‌ను పదవి నుంచి దించేసి తిరుగుబాటుదారులు అధికారాన్ని చేజిక్కించుకున్న మూడు నెలల తర్వాత డమాస్కస్‌లో ఏర్పడిన ఘర్షణలు నూతన ప్రభుత్వానికి సవాల్‌గా మారాయి.ం

## ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌కు అస్వస్థత.. ఎయిమ్స్‌కు తరలింపు



ఢిల్లీ: భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ అస్వస్థతకు గురయ్యారు. దీంతో, ఆయనను వెంటనే ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. అయితే, ఛాతి నొప్పితో బాధపడినట్లు తెలుస్తోంది. వివరాల ప్రకారం.. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఆదివారం తెల్లవారుజామున ఆయనకు ఛాతి నొప్పితో బాధపడినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో, తెల్లవారుజామున 2 గంటలకు ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ ఆధ్వర్యంలో ఆయనకు చికిత్సను అందిస్తున్నారు. ప్రస్తుతానికి ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్టు వైద్యబృందం తెలిపింది. ఇక, ధన్కర్ అస్వస్థత విషయం తెలిసిన వెంటనే బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. ఎయిమ్స్‌కు వెళ్లి ఆయనను పరామర్శించారు.

## కొల్లేరు సరస్సు ఆక్రమణలపై అటవీశాఖ సర్వే ప్రారంభం



ఏలూరు : కొల్లేరు సరస్సు ఆక్రమణలపై అటవీ శాఖ సర్వే ప్రారంభించింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు అధికారులు సర్వే నిర్వహించారు. గుడివాకలంక నుంచి సర్వేను ప్రారంభించారు. డ్రోన్ల సాయంతో ఆక్రమణల వివరాలను సేకరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అటవీశాఖ సర్వే వివరాలపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆరా తీశారు. కొల్లేరు సరస్సులో సహజ నీటిప్రవాహాన్ని అడ్డుకొని వన్యప్రాణుల మనుగడకు ప్రమాదకరంగా మారిన ఆక్రమణలను ఉక్కుపాదంతో అణచివేయాలని ఎపి సర్కారును సుప్రీం కోర్టు ఆదేశించింది. గతేడాది డిసెంబరు 11న జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం మూడు నెలల్లోపు కొల్లేరు సరిహద్దులను గుర్తించి అక్షాంశాలు, రేఖాంశాలు ఖరారు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

## మహిళల రక్షణకు 'శక్తి' యాప్ ఆవిష్కరణ




మార్కాపురం, ఒంగోలు బ్యూరో : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల రక్షణ కోసం 'శక్తి' పేరుతో రూపొందించిన యాప్‌ను చంద్రబాబు ఆవిష్కరించారు. యాప్‌ను మహిళలు తమ సెల్‌ఫోన్లో డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. ఎక్కడైనా అకతాయిలతో ప్రమాదం పొంచి ఉంటే ఐదు లేదా ఆరుసార్లు సెల్‌ఫోన్‌ను ఊపితే 7-8 నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడకు చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, గుమ్మడి సంధ్యారాణి, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, దామచర్ల జనార్ధన్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బిఎన్ విజయకుమార్, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, పర్యాటక సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, దర్శి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, కలెక్టర్ తమీన్ అన్సారియా, ఎస్పి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.ం

## హౌరా ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన పెను ప్రమాదం



గూడూరు టౌన్(తిరుపతి) :గూడూరు రైల్వే జంక్షన్ పరిధిలో హౌరా ఎక్స్‌ప్రెస్‌కు పెను ప్రమాదం తప్పింది. తిరుపతి జిల్లాలోని గూడూరు అడవయ్యకాలనీ ప్రాంతంలో రైలు పట్టాలు విరిగాయి. అటుగా వెళ్లిన ఓ గొర్రెల కాపరి పట్టా విరగడాన్ని గమనించి రెడ్ క్లాత్ ద్వారా హౌరా ఎక్స్‌ప్రెస్ లోకోపైలట్‌ను అప్రమత్తం చేశాడు.వెంటనే రైల్వే అధికారులకు సమాచారం అందజేయశాడు. దీంతో రైల్వే సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. రైలు పట్టాలు విరగడంతో ఆ మార్గంలో సుమారు గంటపాటు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. రైల్వే అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు.

# చరిత్రపై వక్రకళ



చరిత్రపై దుమ్మెత్తి పోయటానికి ఇపుడు కళారంగాన్ని సాధనంగా వాడటం మొదలయింది. వాస్తవాలను కనుమరుగుచేసి, వక్రీకరణలతో కళారస గుళికల తయారీలో తలమునకలవుతున్న పాలకుల ఫీట్లు చూస్తే ఆశ్చర్యమేస్తుంది. ఆ వక్రీకరణలన్నీ ద్వేషంతో నింపడాన్ని, ఉన్మాదాన్ని పెంచడానికి ఉపయోగించడం అత్యంత దారుణమైన విషయం. మీరు గమనించినట్లయితే గత పదేండ్లలో మన బాలీవుడ్, టాలీవుడ్, ఇతర భాషా సినీ రంగంలో చారిత్రక సంఘటనలను మాతృకగా తీసుకుని వాటికి మతపరమైన ద్వేషాగ్నులు నింపే కథనాలను జోడించి వండి వారుస్తున్న సినిమాలు విపరీతంగా వస్తున్నాయి. 'పద్మావతి', 'బాహుబలి', 'ఆది పురుష్', 'రజాకార్', 'కేరళ ఫైల్స్', 'కాశ్మీరీ ఫైల్స్' ఇలా అనేక సినిమాలు ఆరెస్సెస్, బీజేపీ అనుకూల హిందుత్వ, జాతీయవాదానికి అనుకూలంగా నిర్మించడం, వాటిని ఎన్నికల సందర్భంలో విరివిగా ప్రదర్శించి, రాజకీయ ప్రయోజనాన్ని పొందాలనే ప్రయత్నం చేయడం గమనించవచ్చు.

మనువాద అణచివేతకు, దురహంకారానికి వారసులుగా ఉన్న వీరు, వీరుల, నాయకుల వారసత్వాన్ని పొందేందుకు చరిత్రనే వక్రీకరిస్తూ, అందరి కళ్లల్లో ద్వేషం పోస్తున్నారు. అందుకు సినిమా మాధ్యమాన్నీ పదునైన ఆయుధంగా ఎక్కుపెడుతున్నారు. ఛావా సినిమా అందుకు ఓ చక్కని ఉదాహరణ. ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన సినిమా అని చెపుతున్న దీనిలో అన్నీ అతిశయోక్తులు, వక్రీకరణలు నింపి మన ముందుకు తెచ్చారు. ఛత్రపతి శివాజీ గురించిన చరిత్ర ప్రసిద్ధ మయినది. తల్లి జిజియాభాయి గురించి కూడా మనం చదువుకున్నాము. గతంలో ఎప్పుడో తెలుపు నలుపులో శివాజీపై మరాఠీ సినిమా కూడా వచ్చింది. అందులో శివాజీ మరాఠా రాజ్యాధికారం స్వీకరించే సమయంలో గుడిలో పూజచేసి, వీర తిలకం దిద్దాల్సిన పూజారులు, శూద్రులకు వీర తిలకం దిద్దలేమని నిరాకరిస్తారు.

అపుడు వేరే ప్రాంత బ్రాహ్మణులు వచ్చి, వారి ఎడమకాలు బొటనవేలుతో శివాజీ తలపై తిలకాన్ని దిద్దినారని చరిత్ర ఆధారంగా విన్నాము. ఇంతటి వివక్షను మనువాదుల నుండి ఎదుర్కొన్న రాజు ఛత్రపతి శివాజీ ఇప్పుడు ఛత్రపతి శివాజీ హిందువుకు ప్రతినిధిగా వీరంగం వేస్తున్నారు ఈ సంఘ పరివారపు సనాతనులు. ఇది కదా విచిత్రమంటే! ఇపుడు అతని కుమారుడు శంభాజీని హీరోను చేసి, ఔరంగజేబును క్రూరునిగా చూపి, హిందూ మత ద్వేషిగా చిత్రీకరించే వంటకు 'ఛావా'ను వండారు. వాస్తవంగా శంభాజీని ఔరంగజేబుకు పట్టించిన వారు హిందువులే. శంభాజీని నిర్మూలించాక మరాఠాను ఏలింది కూడా హిందువులే. అసలు శంభాజీ అంత గొప్ప వీరుడు అని తెలిపే చారిత్రక ఆధారాలు ఏమీ లేవు. ఔరంగజేబు ఆరవ మొగలు చక్రవర్తి. దాదాపు యాభై ఏండ్లు పాలించాడు. ఇతను లక్షలాది హిందువులను ఊచకోత కోసాడని, వేలాది ఆలయాలు ధ్వంసం చేశాడని ప్రచారం చేస్తారు. వీటికి సరైన ఆధారలేవీ లేవు. సోదరులను, సంతానాన్ని హత్యలు చేయించాడని, జిజియా పన్ను విధిం చాడని చెబుతారు. అయితే రాజ్యాధికారం కోసం, అధికారం స్థిరపరచుకొనేందుకు, దాయాదులను తొలగించడం రాచరిక వ్యవస్థలో సహజం. డాఎం బి.ఎన్.పాండే పరిశోధక రచన ప్రకారం, రాజకీయ కారణాలవల్ల పన్నెండు ఆల యాలను, కొన్ని మసీదులను ధ్వంసం చేశాడని, వందకు పైగా హిందూ ఆలయాల నిర్మాణానికి, పోషణకు సహాయం చేశాడని, మతపరమైన తటస్థతను పాటించాడని తెలిపారు. సంస్కృతం నేర్చుకుని, ఉపనిషత్తులను, కావ్యాలను అనువాదమూ చేయించాడు. చక్రవర్తుల విలాస జీవితాన్ని తిరస్కరించాడు కూడా. అలాంటి ఒక చక్రవర్తిని, తమ మత విద్వేషానికి వాడటం దుర్మార్గం. అలసు దుర్మార్గాలు, హత్యలు చేసిన వారందరూ హిందూ వ్యతిరేకులేననే అసత్య ప్రచారం నిరంతరాయంగా చేస్తూనే ఉన్నారు. ఒకసారి పరిశీలిస్తే గాంధీని చంపినవాడు హిందువే అయిన బ్రాహ్మణుడు. ఛత్రపతిపై కత్తివేటు వేసిన భాస్కర్ కులకర్ణి బ్రాహ్మణుడే. శివాజీ స్వరాజ్యాన్ని కబలించిన బాలాజీ విశ్వనాథ్ బ్రాహ్మణుడే. జ్యోతిరావ్ పూలే గారిని చంపటానికి వ్యక్తులను పంపిన కేశవభట్ బ్రాహ్మణుడే. శంభాజీని ఔరంగజేబుకు పట్టిచ్చిన రంగనాథ స్వామి బ్రాహ్మ ణుడు. దీన్ని ఆసరా చేసుకుని మతతత్వాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం ఎప్పుడయినా జరిగిందా! ఎప్పుడో కొన్ని వందల ఏండ్ల క్రితం జరిగిపోయిన చరిత్ర ఘటనలపై ద్వేషాన్ని నూరిపోయటం ఏ రకమైన సాంస్కృతిక హీనత్వం! చరిత్రలో హిందూమతంలోనే వైష్ణవ, శైవ యుద్ధాలు జరిగాయి కదా! వాటినీ ఇపుడు తిరగోడ్తారా! వైరాన్ని ఎగదోస్తారా! భారతదేశం అనాదిగా మత వైవిధ్యానికి, భిన్నసంస్కృతుల మేళవింపుకు ప్రసిద్ధి. హిందూ ముస్లిం, క్రిస్టియన్ల మధ్య సాంస్కృతిక సామరస్యాన్ని సూచించే దర్గాలు, సూఫీ సంతులు, పండుగలు, పీర్ల ఉత్సవాలు, రొట్టెలు పండుగలు, ప్రజలందరూ దీన్ని దెబ్బకొట్టి ప్రజల్లో విభజన సృష్టించేందుకు, శత్రుత్వాన్ని పెంచేందుకు వీళ్లు పూను కోవడాన్ని ప్రజలు ఆలోచించి తిప్పికొట్టాలి. సినిమాలు తీస్తున్నవారూ చరిత్రకు వక్రభాష్యం చెప్పటమూ మాను కోవాలి.ఇప్పటికే కోర్టు కేసు ఎదుర్కొంటున్న 'ఛావా' దర్శకుడు వక్రీకరణలపై క్షమాపణలు కోరటాన్ని గమనించవచ్చు!

# తీరని దాహార్తిలో దేశ జనాభా



భూమి మీద వృక్షాలు, జంతువులు మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవిపుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతిపెద్ద సమస్యగా రూపుదాల్చింది. దేశంలోని 80% జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశజనాభాలో 80 శాతానికి పైగా ప్రజలు భూమినుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్‌శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగునీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయటపెట్టింది. ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతోఉన్న భూగర్భజలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషం నగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీటికి ప్రధాన వనరులు. చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సి వస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. కానీ, ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా, అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీనికింద వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది. దేశవ్యాప్తంగా జనాభా తాగుతున్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన అంశాలు: 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. అయితే ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక ఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది. నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక మొత్తంలో క్రోమియం చిన్న ప్రేగులలో వ్యాపించే హైపర్ప్లాసియాకు కారణమవుతుంది, ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. తాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశజనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళుతున్న పరిస్థితి నెలకొంది. అరవై శాతం దేశజనాభా నీళ్లు లేక నానాయాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షల మంది చనిపోతున్నారని గతంలో నీతిఆయోగ్ వెల్లడించింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది. 2030 నాటికి దేశ జనాభాలో 40 శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని 'కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సిడబ్ల్యుఎంఐ)' రిపోర్ట్ కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లో ఉంది. ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధప్రాతిపాదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ను పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలా మంది కలుషిత నీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు. దీంతో ప్రతి ఏడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ను సిడబ్ల్యుఎంఐ సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ను అదే విధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

# అటు ఇటు సుంకాలు తగ్గుతాయా?



ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై అమెరికా విధిస్తున్న భారీ సుంకాల భారాన్ని తగ్గించుకోడానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలు ఒక కొలిక్కి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. అమెరికాపై సుంకాల తగ్గింపునకు భారత్ అంగీకరించిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించడం చెప్పుకోదగిన పరిణామం. అమెరికా ఉత్పత్తులు భారత్‌లో విక్రయించడానికి వీలు లేనంత భారంగా ఉన్నాయని తప్పుపట్టడంతో సుంకాలను తగ్గించడానికి భారత్ అంగీకరించిందని ట్రంప్ వివరించారు. ఈ సుంకాల తగ్గింపు ఏయే దిగుమతులపై ఉంటుందో ఇంకా వివరాలు బయటపడలేదు. గత వారం రోజులుగా కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ వాషింగ్టన్ డీసీలో మకాం పెట్టి అమెరికా వాణిజ్య అధికార వర్గాలతో చర్చలు జరుపుతున్నారు. గురువారం బహుళ వాణిజ్య ద్వైపాక్షిక ఒప్పందాన్ని అమెరికా ముందుకు తీసుకువచ్చారు. ఈ ఒప్పందం సంగతి ఎలా ఉన్నా భారీ స్థాయిలో వాణిజ్య లావాదేవీలు జరగాలని, ఆ మేరకు అమెరికా దిగుమతులపై భారత్ భారీ సుంకాల విధింపు బాగా తగ్గాలని అమెరికా కాంక్షిస్తోంది. ఉత్పత్తుల వారీగా కాకుండా అన్నిటితోపాటు వ్యవసాయ ఉత్పత్తులను కూడా చేర్చాలని అమెరికా షరతు పెట్టడం భారత్‌కు అగ్నిపరీక్షే. వ్యవసాయ ఉత్పత్తుల సుంకాల విషయంలో ఎలాంటి మినహాయింపు కల్పించినా స్వదేశీ వ్యవసాయదారులకు నష్టాలే తప్ప ప్రయోజనం ఉండబోదని భారత్ తర్జనభర్జన పడుతోంది. అమెరికాకు మనం ఎగుమతి చేస్తున్న వ్యవసాయ ఉత్పత్తులపై దాదాపు 37.66 శాతం వరకు సుంకాలు విధిస్తున్నాం. అదే అమెరికా నుంచి మన దేశానికి దిగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులపై కేవలం 2.59 శాతం మాత్రమే అమెరికా సుంకం విధిస్తోంది. ఈ తేడా 32 శాతం వరకు ఉండడం అమెరికాకు అసంతృప్తి కలిగిస్తోంది. అందుకనే వ్యవసాయ ఉత్పత్తులపై భారీగా సుంకాలు తగ్గించాలని అమెరికా పట్టుబడుతోంది. 2022లో భారత్ ఉత్పత్తులపై అమెరికా సుంకాల విధింపు 3.83 శాతం వరకు ఉండగా, అదే సమయంలో భారత్ 15.3 శాతం సుంకాలను విధించడం గమనార్హం. లగ్జరీ కార్లు, కెమికల్స్, ఎలక్ట్రానిక్స్‌పై 125 శాతం, మద్యంపై 150 శాతం భారత్ సుంకాలు విధిస్తోంది. అందుకనే భారత్ టారిఫ్ కింగ్, బిగ్ అబ్యూజర్ అని ట్రంప్ పదేపదే భారత్‌పై నిందారోపణలు చేయడం తెలిసిందే. భారత్‌లో అమెరికా వాణిజ్య లోటు 100 బిలియన్ డాలర్ల (రూ. 8.70 లక్షల కోట్లు) వరకు ఉందని, ఈ లోటును తగ్గించాల్సిందేనని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం భారత్ కార్ల దిగుమతిపై 110% సుంకాలు విధిస్తోంది. ప్రపంచం లోనే కార్లపై అత్యధిక సుంకాలు విధించే దేశంగా భారత్‌ను టెస్లా అధినేత ఎలాన్‌మస్క్ తీవ్రంగా ధ్వజమెత్తారు కూడా.ఇప్పుడు మస్క్ సంస్థను సుంకాలు లేకుండా భారత్‌లో ప్రవేశపెట్టడానికి, అమెరికా నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలను పూర్తిగా తొలగించేలా చర్చలు జరుగుతున్నాయి. ఈ విధమైన భారం అమెరికాకు భారత్ నుంచి ఉండరాదని అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్ స్పష్టం చేస్తున్నారు. అప్పుడే భారత్ అమెరికా సంబంధాలు బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమెరికా నుంచి భారత్‌కు కొన్ని ఆంక్షలు ఎదురయ్యాయి. ఆయుధాల కోసం రష్యాపై ఆధారపడకూడదు. దీనికి ప్రత్యామ్నాయంగా అధునాతన అమెరికన్ రక్షణ వ్యవస్థలు భారత్‌కు సమకూరుతాయి. డాలర్‌కు బదులుగా కొత్త కరెన్సీని చెలామణి లోకి తీసుకురాడానికి బ్రిక్స్ ప్రయత్నించరాదు. ఈ ఆంక్షల నేపథ్యంలో అమెరికాపై సుంకాల తగ్గింపునకు భారత్ అంగీకరించడం అమలులోకి వస్తే అమెరికా ప్రతీకార సుంకాల విధింపులో కాస్త వెనక్కు తగ్గుతుందని భారత్ భావిస్తోంది. ప్రత్యేకంగా స్టీల్, అల్యూమినియంపై 25 శాతం ప్రతీకార సుంకం మార్చి 12 నుంచి అమలవుతుందని అమెరికా ప్రకటించింది. ఇందులో ఎంతవరకు వెసులుబాటు లభిస్తుందో గమనించాలి. అమెరికాపై విధిస్తున్న సుంకాల తగ్గింపునకు భారత్ ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. భారత్‌లో అనేక వస్తువులు ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ లేదా ఆటోలు, బైక్‌లపై సుంకాలు తగ్గిస్తే భారత పారిశ్రామిక రంగంపై అంతగా ప్రభావం ఉండదని చెబుతున్నారు. ఏయే వస్తు ఉత్పత్తులపై సుంకాలు తగ్గించవచ్చునో వాటిని గుర్తించడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఇటీవలి బడ్జెట్‌లో స్మార్ట్‌ఫోన్ దిగుమతులపై ప్రకటించిన 15 16 శాతం సుంకాల నుంచి అమెరికాను మినహాయించడానికి సిద్ధమైంది. అదే విధంగా వైద్య పరికరాలు, లగ్జరీ మోటార్ సైకిళ్లు వంటి అనేక అమెరికా ఉత్పత్తులపై సుంకాలు తగ్గించే చర్యలు చేపట్టింది. అమెరికాకు అతిపెద్ద ఎగుమతిదారుల్లో భారత్ ఒకటి. 2024లో అమెరికాకు 87.4 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను భారత్ ఎగుమతి చేసింది. అదే సమయంలోఅమెరికా నుంచి 41.8 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను మాత్రమే భారత్ దిగుమతి చేసుకుంది. ఈ వాణిజ్య లోటుపైనే ట్రంప్ నిలదీస్తున్నారు. ఈ క్రమంలో గతనెల భారత ప్రధాని మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయినప్పుడు వాణిజ్య లోటును తగ్గించే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా నుంచి రక్షణ, చమురు తదితర ఉత్పత్తుల దిగుమతులను భారీగా పెంచేందుకు అంగీకారం కుదిరింది కూడా. సుంకాల విషయంలో దిద్దుబాటు చర్యలేవీ తీసుకోకుంటే 25 బిలియన్ డాలర్ల విలువైన భారత్ ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడవచ్చు. అయితే మన జిడిపిలో అమెరికా ఎగుమతుల వాటా కేవలం 2.2 శాతమే కాబట్టి భారత్ అంతగా భయపడనక్కర లేదని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు.

# జెలెన్‌స్కీని బెదిరించిన మస్క్



వాషింగ్టన్ డిసి : అమెరికా అధ్యక్షులు ట్రంప్ సలహాదారు ఎలన్ మస్క్ మరోసారి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని బెదిరించారు. సైనిక సమాచార మార్పిడిలో కీలకమైన తన స్టార్‌లింక్ నెట్‌వర్క్‌ని నిలిపివేస్తే.. ఉక్రెయిన్ రక్షణ వ్యవస్థ కుప్పకూలిపోతుందని హెచ్చరించారు. ఉక్రెయిన్ ఏళ్ల తరబడి కొనసాగిస్తున్న మారణహోమం తనని బాధపెడుతోందని ఆదివారం సోషల్‌మీడియా 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ ప్రతిష్టంభనలో ఉక్రెయిన్ తప్పనిసరిగా ఓటమి పాలవుతుందని అన్నారు. జెలెన్‌స్కీతో ప్రత్యక్షంగా పోరాటం చేయాలని తాను పుతిన్‌కు సవాలు విసిరానని అన్నారు. ఉక్రెయిన్‌కి వెన్నెముక అయిన తన స్టార్ లింక్ నెట్‌వర్క్‌ని నిలిపివేస్తే ఆ దేశ రక్షణ వ్యవస్థ కుప్పకూలిపోతుందని అన్నారు. సంవత్సరాల పాటు కొనసాగుతున్న మారణహోమం తనకు బాధకలిగించిందని అన్నారు. ఎవరైతే వాస్తవంగా శ్రద్ధ వహిస్తారో, ఆలోచిస్తారో, అర్థం చేసుకుంటారో వారు ఈ కసాయి దాడులు నిలిచిపోవాలని కోరుకుంటారని అన్నారు. ఇప్పుడు శాంతి కావాలని అన్నారు. వైట్ హౌస్ ఎదుట ప్రదర్శనకారులు భారీ ఉక్రెయిన్ జెండాను ఎగురవేయడంపై స్పందిస్తూ.. టాప్10ఉక్రెయిన్ ఒలిగార్క్ (బిలియనీర్స్)లపై ముఖ్యంగా మొనాకోలో ఉన్నవారిపై ఆంక్షలు విధించాలని పిలుపునిచ్చారు. డెమోక్రాట్ల చర్యలకు నిధులు అందిస్తుందని వారేనని అన్నారు.

# అధిక పనిగంటలపై స్పందించిన సౌమ్య స్వామినాథన్



న్యూఢిల్లీ : ఇటీవల చర్చనీయాంశమైన అధిక పనిగంటలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) మాజీ అధ్యక్షురాలు, శాస్త్రవేత సౌమ్య స్వామినాథన్ సౌమ్యనాథన్ స్పందించారు. ముందుగా శరీరం చెప్పేది వినాలని, విశ్రాంతి అవసరాన్ని గుర్తించాలని స్పష్టం చేశారు. అధిక పనిగంటలు ఉత్పాదకత తగ్గడానికి దారితీయవచ్చని హెచ్చరించారు. ఉత్పాదకత అనేది పని నాణ్యతపై ఆధారపడి ఉంటుందని, పని గంటలపై కాదని ఉద్ఘాటించారు. మానసిక ఆరోగ్యం, విశ్రాంతి నాణ్యమైన పనికి కీలకమని స్వామి సౌమ్యనాథన్ పునరుద్ఘాటించారు. అధిక పనిగంటలపై ఆదివారం ఆమె మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. అధిక పనిగంటలు ఆరోగ్యంపై ఎలా ప్రభావం చూపుతాయన్న ప్రశ్నపై మాట్లాడారు. "సమయంతో సంబంధం లేకుండా చాలా మంది ఎక్కువగా శ్రమపడుతుండటం నాకు తెలుసు. అయితే అది వారి వ్యక్తిగత విషయం. బాగా శ్రమించి అలిసిపోతే శరీరం మీకు చెబుతుంది. అప్పుడు శరీరం చెప్పినట్లు వినాలి. స్వల్పకాలం పాటు అధికంగా పనిచేయడం అనేది సాధ్

# భారత్ వ్యతిరేక రాతలు.. అమెరికా టెంపుల్ ధ్వంసం



కాలిఫోర్నియా: అమెరికాలో హిందూ దేవాలయంపై దాడి జరిగింది. కొందరు దుండగులు భారతీయులకు వ్యతిరేకంగా రాతలు రాసి ఆలయంపై దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో ఆలయంపై దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. కాలిఫోర్నియాలోని చినోహిల్స్ ప్రాంతంలో ఉన్న BAPS హిందూ దేవాలయాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో BAPS పబ్లిక్ అఫైర్స్ సభ్యుడు ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా.. దక్షిణ కాలిఫోర్నియాలోని ఆలయం ప్రహరీ గోడలపై భారతీయులకు వ్యతిరేకంగా, హిందువులకు వ్యతిరేకంగా రాతలు రాశారు. అనంతరం గట్టిగా నినాదాలు చేస్తూ ఆలయాన్ని ధ్వంసం చేశారని తెలిపారు. భారత సమాజం ఎల్లప్పుడూ శాంతి కోరుకుంటోందని, ద్వేషానికి వ్యతిరేకంగా నిలుస్తుందన్నారు. మానవత్వానికి విలువ ఇచ్చి, ఎవరిపై తాము దాడులు చేసే ఉద్దేశం లేదని వెల్లడించారు. ఈ నేపథ్యంలో భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. రణధీర్ ట్విట్టర్ వేదికగా..'కాలిఫోర్నియాలో ఒక హిందూ ఆలయంలో జరిగిన విధ్వంసానికి సంబంధించిన నివేదికలను మేము చూశాము. ఇటువంటి నీచమైన చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ చర్యలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. దేవాలయాలకు తగిన భద్రత కల్పించాలని కోరుతున్నాం' అని చెప్పుకొచ్చారు.

## పాకిస్థాన్, భారత్ సరిహద్దులకు వెళ్లకండి..

# అమెరికా పౌరులకు హెచ్చరిక



వాషింగ్టన్: పాకిస్థాన్ విషయంలో అమెరికా మరో కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికా పౌరులు ఎవరూ పాకిస్థాన్‌కు వెళ్లొద్దు అంటూ తాజాగా ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఎక్కువ.. టెర్రరిస్టులు దాడులు జరిపే ప్రమాదం ఉందని హెచ్చరించింది. అమెరికా తమ దేశ పౌరులకు హెచ్చరికలు జారీ చేసింది. పాకిస్థాన్‌లో దాడులు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో వీలైనంత వరకూ ఆ దేశానికి వెళ్లకుండా ఉండడమే మంచిదంటూ పౌరులకు తాజాగా ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. ఇదే సమయంలో.. పాకిస్థాన్ వెళ్లేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకుంటే భారత సరిహద్దు ప్రాంతాలకు, బలూచిస్థాన్, ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లకు మాత్రం అస్సలు వెళ్లొద్దని హెచ్చరించింది. ఆయా ప్రావిన్స్‌లలో టెర్రరిస్టులు దాడులు చేసే అవకాశం ఉందని తెలిపింది. పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరగవచ్చని పేర్కొంది. ఇదే సమయంలో పాకిస్థాన్‌కు వెళ్లేవారూ ఈ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. అలాగే.. మార్కెట్లు, రవాణా కేంద్రాలు తదితర ఏరియాలలో పౌరులను, పోలీసులను, సైనికులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులు చేసే అవకాశం ఉందని చెప్పింది. మరోవైపు.. పాక్ నుంచి భారత్‌లో అడుగుపెట్టేందుకు ఉన్న ఏకైక అధికారిక మార్గం వాఘా బార్డర్ మాత్రమేనని, సరిహద్దులు దాటి భారత్ లో అడుగుపెట్టాలంటే వీసా తప్పనిసరి అని పేర్కొంది. ముందు వీసా తీసుకున్నాకే బార్డర్ వద్దకు వెళ్లాలని, వాఘా బార్డర్ వద్ద వీసా పొందే అవకాశం లేదని వివరించింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్ పౌరుల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పాకిస్థాన్ నుంచి అమెరికాకు వచ్చే వారిపై నిషేధం విధించేందుకు ట్రంప్ సిద్ధమయ్యారు. భద్రతా కారణాల రీత్యా.. పాక్ పౌరులపై ట్రావెల్ బ్యాన్ విధించనున్నట్టు సమాచారం. ఇక, డొనాల్డ్ ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడైన సమయంలోనూ కొన్ని ముస్లిం దేశాల పౌరులను అమెరికాలోకి అనుమతించడంపై నిషేధం విధించిన విషయం తెలిసిందే.

# పట్టుదలతో సాధ్యమే!



ఎండాకాలం పరీక్షల కాలం కట్టకట్టుకుని ఒకేసారి వస్తాయి. ఎండాకాలం అంటే ఉష్ణోగ్రతలు పెరిగే కాలం. పరీక్షల కాలం అంటే ఒత్తిడి పెరిగే సమయం. వీటితో విద్యార్థులు శారీరకంగా, మానసికంగా పెద్ద సవాళ్లను ఎదుర్కొంటారు. మార్చి 15తో ఇంటర్ పరీక్షలు ముగియనుండగా, 17 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభమై ఈనెల చివరివరకూ కొనసాగుతాయి. పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. అయితే, ఈ రోజుల్లో పరీక్షలు విద్యార్థులపై అత్యధిక ఒత్తిడిని కలిగిస్తున్నాయి. పరీక్షా ఫలితాలు వారి భవిష్యత్‌ను నిర్ణయిస్తాయన్న భావన వల్ల విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడిని అనుభవిస్తున్నారు. ఈ ఒత్తిడి వల్ల కొందరు విద్యార్థులు మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. సమాజంలో వున్న పోటీ భావన, ఇంట్లో తల్లిదండ్రులు, స్కూల్లో టీచర్ల అధిక అంచనాలు ఒత్తిడికి గురిచేస్తున్నాయి. అయితే, సరైన ప్రణాళిక, సమర్థవంతమైన అధ్యయనం, ఆరోగ్య సంరక్షణ ద్వారా ఈ కాలాన్ని సులభంగా ఎదుర్కోవచ్చు. జీవితంలో విజయం సాధించడానికి క్రమశిక్షణ, శ్రమ, ఆత్మవిశ్వాసం అవసరం. మార్కులు తక్కువ వచ్చినవారు, తరగతి గదిలో మొద్దబ్బాయిలుగా ముద్ర పడినవారు జీవితంలో గొప్ప విజయాలు సాధించిన ఉదాహరణలు అనేకం వున్నాయి. విద్య యొక్క వేర్లు చేదుగా వుంటాయి. కానీ, దాని ఫలాలు తీపిగా వుంటాయి. ఈసారి మార్చి మొదటివారం నుంచే ఎండలు, వడగాడ్పుల తీవ్రత కూడా ఎక్కువగానే వుంటుందని నిపుణులు చెబుతున్నారు. వెంటిలేషన్ లేని గదులు, రేకుల షెడ్లలో పరీక్షలు రాసే విద్యార్థులు అప్రమత్తంగా వుండాలని, ఏమాత్రం అజాగ్రత్త వహించినా వడదెబ్బ బారిన పడే ప్రమాదం వుందని చెబుతున్నారు. దీనికితోడు పిల్లలు ఏం చదవాలి? ఎలా చదవాలి? అన్న టెన్షన్‌తో సరిగ్గా తినలేరు, నిద్రపోలేరు. ఆ తర్వాత కూడా పాస్ అవుతామో, ఫెయిల్ అవుతామోనన్న భయం వారిని వెంటాడుతుంటుంది. తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి, పెద్దపెద్ద ఉద్యోగాలలో స్థిరపడాలని, తాము సాధించలేనిది తమ పిల్లల ద్వారా సాధించాలని కలలుగంటారు తల్లిదండ్రులు. వారి ఆశలను, ఉపాధ్యాయులు మెడకు తగిలించే ర్యాంకుల గుదిబండను మోయలేక, వాటిని నెరవేర్చుతామో లేదోనన్న ఆత్మన్యూనతా భావంతో, క్షణికావేశంలో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. 'చదువురాని వాడినని దిగులు చెందకు/ ఏమి చదివి పక్షులు పైకెగర గలిగెను/ ఏ చదువు వల్ల చేపపిల్ల ఈద గలిగెను' అంటారో కవి. కార్పొరేట్ స్కూళ్ల ర్యాంకుల మాయాజాలంలో కొట్టుకుపోకుండా తమ బిడ్డల ఆసక్తిని గుర్తించి, ప్రోత్సహించాలి. ఎవరో ఏదో చేశారని, మనవాడూ అదే చెయ్యాలన్న అతి అంచనాలకు పోతే, బిడ్డలపై శక్తికి మించిన భారం మోపినట్లవుతుంది. అదే సమయంలో పరీక్షలకు భయపడాల్సిన పనిలేదు. పరీక్షలు, మార్కులు మాత్రమే మనిషి జీవితాన్ని నిర్ణయించవు. అవి జ్ఞానానికి ఒక అంచనా మాత్రమే. శక్తి మేరకు కృషి చేయడం ముఖ్యం. ప్రతి విజయం-ప్రయత్నించాలనే నిర్ణయంతోనే మొదలవుతుంది. విజయం రాత్రికి రాత్రే లభించదు. 'విజయం సాధించడమే అంతిమం కాదు, వైఫల్యం ప్రాణాంతకం కాదు కొనసాగించాలనే పట్టుదలే ముఖ్యం' అంటారు విన్‌స్టన్ చర్చిల్. విద్యార్థులు ర్యాంకులు తెచ్చే యంత్రాలు కాదు. పోటీతత్వం వారిని యాంత్రికంగా మార్చేస్తోంది. చదువొక్కటే కాదు ఆటపాటలతో పాటు ఉల్లాసంగా, ఉత్సాహంగా పెరిగే వాతావరణం కూడా అవసరం. 'మనసు నింపాల్సిన పాత్ర కాదు రగిలింపజేయాల్సిన నిప్పు' అంటారో కవి. ఇవాళ ఓడినా రేపు గెలుస్తామన్న ఆశను మనసులో రగిలించాలి. అది తమ లక్ష్యం కోసం నిరంతరం శ్రమించేలా, పరితపించేలా చేస్తుంది. ఒకవేళ పరీక్షలలో ఫెయిల్ అయినా నిరుత్సాహపడాల్సిన పనిలేదు. వారికి ఆసక్తి వున్న రంగంలో ప్రోత్సహించాలి. ప్రపంచంలోని ఏ మారుమూలనున్న ఇంట్లోనైనా రాత్రవగానే స్విచ్ వేస్తే ఎలక్ట్రిక్ బల్బు వెలుగులు విరజిమ్ముతుంది. చిన్నతనంలో మొద్దబ్బాయిగా ముద్రపడి, ఆ తర్వాత గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగిన థామస్ ఆల్వా ఎడిసన్ ఆ బల్బును కనుగొన్నారు. ప్రతి ఒక్కరిలోనూ నిగూఢంగా గొప్ప శక్తి దాగివుంటుంది. దాన్ని గుర్తించి, వెలికితీయగలిగితే ప్రతి విద్యార్థీ ఒక ఎడిసన్‌లా ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు.

# అంతరిక్షంలోకి 'సాగు' దాం



అండ, పిండ, బ్రహ్మాండంలో బ్రహ్మాండమే మానవ రూపం. మనిషి మేధస్సు ఈ అనంత విశ్వంలో అత్యంత సృజనాత్మకమైనది. విశ్వంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకుని సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే ఏకైక ప్రాణి మనిషి. ఈ భూలోకంలో అత్యంత ప్రావీణ్యుడిగా తననుతానూ మెరుగుపరుచుకుంటూ తన రోజువారీ సమస్యలపై నిరంతరం పరిశోధనల ద్వారా ఆధునిక జీవనంలోని సవాళ్ళను అధిగమిస్తూ ముందడుగు వేస్తున్నాడు. ఆదిమ మానవుడిగా కొండగుహల్లో నివసిస్తూ నేటి నవతర మానవునిగా అవతరించి, తన రూపాన్నిమరమనుషులుగా నిర్మించి ఇతర గ్రహాలకు పంపేంత జ్ఞానాన్ని సంపాదించిన అద్భుతమైన మేధావి మనిషి. మనిషి రాతి యుగంలో నుంచి జన సమూహాలుగా నివసిస్తూ స్థిర నివాసాలను ఏర్పరుచుకొని జీవనం కొనసాగిస్తూ పంటల పెంపకాన్ని మొదలుపెట్టాడు. అఖండ భారతదేశంలో సుమారుగా 7000 బిసి నుంచి పంటలను పెంపకాన్నీ మొదలుపెట్టారు. కాలక్రమేణా గ్రామాలుగా, పట్టణాలుగా విస్తరించి జనాభా పెరుగుదల మొదలైంది. ఐక్యరాజ్య సమితి అంచనా ప్రకారం 2050 నాటికి ప్రపంచ జనాభా 9.8 బిలియన్లకు పెరగనుంది. పెరుగుతున్న జనాభా ఆహార కొరతకు దారి తీస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా 2023లో సుమారుగా 733 మిలియన్ల జనాభా ఆకలితో బాధపడుతున్నారు అనగా ప్రతి పది మందిలో ఒకరు ఆకలితో అల్లాడుతున్నారు (ఎస్ఒఎఫ్ఐ 2024). ఈ తరుణంలో పెరుగుతున్న జనాభా ఆహార కొరతను ఎదుర్కోవాలంటే వ్యవసాయ రంగంలో నూతన అడుగులు వేయాలి. వ్యవసాయ రంగం క్లిష్టమైనది, దాన్ని ఆధునీకరించడానికి అందులోని విభిన్న విభాగాలు, పద్ధతులను అధునాతన సాంకేతిక విధానాలను జోడించి ముందుకు సాగాలి. అందులో భాగంగా వ్యవసాయాన్ని అంతరిక్షంలోని ప్రయోగాలతో అనుసంధానం చేయడం వల్ల వ్యవసాయం మరింత మెరుగుపరచవచ్చు. అంతరిక్ష పరిశోధనలు సాగుకు జోడించడం వల్ల ముఖ్యంగా రెండు విధాలుగా ఉపయోగపడుతుంది. అందులో ఒకటి భూతలంలో కచ్చితమైన వ్యవసాయాన్ని సాధించవచ్చు. ఇంకా రెండవది భూఉపరితం వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా అంతరిక్షంలో సాగును చేపట్టడం. ఇందులో మొదటిది ప్రస్తుత కాలానికి సంబంధించినది కాగా, రెండోది భవిష్యత్తరాలకు సంబంధించింది. ప్రస్తుతం మన దేశంలో అంతరిక్షలోని రిసోర్స్ శాట్- 2, రిసోర్స్ శాట్- 2ఎ, రిసాట్-, రిసాట్ -1ఎ, హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ ఉపగ్రహం, కార్టోశాట్- 1, కల్పన- 1, ఇన్సాట్- 3డి, ఇన్సాట్- 3డిఆర్ మొదలగు ఉపగ్రహాలను ఉపయోగించి పంట విస్తీర్ణం, దిగుబడి, ఉత్పత్తిలను అంచనా వేయడానికి, ప్రాథమిక నేల సమాచారాన్ని, పంట బీమా అందించడానికి, పంట వ్యవస్థ అధ్యయనాలు లాంటి అనేక అంశాలకు సంబంధించిన సేవలు భూనిధి, భువన్ పోర్టల్స్ ద్వారా ఉపగ్రహ డేటాను ఉచితంగా వివిధ రకాల వాటాదారులు అందిస్తూ వ్యవసాయానికి తోడ్పడుతున్నాయి. అంతేకాకుండా, ప్రత్యేకంగా వ్యవసాయ రంగానికి సంబంధించి నూతనంగా 2024 లో ఏర్పరిచిన డిజిటల్ జియో- స్పేషియల్ ప్లాట్ ఫామ్ అయినా కృషి -నిర్ణయ మద్దతు వ్యవస్థ ద్వారా ఉపగ్రహ చిత్రాలు, వాతావరణ సమాచారం, భూగర్భ జలమట్టాలు, నేల ఆరోగ్య సమాచారం, వాతావరణ నమూనాలు, నేల పరిస్థితులు, పంట ఆరోగ్యం, పంట విస్తీర్ణం వంటి సమగ్ర డేటాను, ఎప్పుడైనా, ఎక్కడి నుండైనా సులభంగా పొందే విధంగా వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడే వాటాదారులకు, రైతుల ఉపయోగపడనుంది. అయితే ప్రస్తుతం ఉన్న ఉపగ్రహాల వల్ల భారత దేశ వ్యవసాయ ప్రాంతాన్ని నిత్యం నిఘా వుంచడానికి సాధ్యపడదని, అదే విధంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న రిమోట్ సెన్సింగ్ డేటాను వ్యవసాయానికి తక్కువ వినియోగం జరుగుతున్నదని మాజీ ఇస్రో చైర్మన్ డా. సోమనాథ్ ఒక ముఖాముఖిలో కార్యక్రమంలో పేర్కొన్నారు. అంతేకాకుండా దేశం మొత్తం వ్యవసాయ ప్రాంతాన్ని కవర్ చేయడానికి కనీసం రెండు ప్రత్యేక ఉపగ్రహాలు అవసరమని అభిప్రాయపడ్డారు.ఇంకా రెండవ అంశం గ్రహాంతర వ్యవసాయం, మానవ కార్యకలాపాల వల్ల భూమి మీద సహజ వనరులు తగ్గి భూమి జీవసామర్థ్యం తక్కువై మనిషి మనుగడకు కష్టతరమవుతుంది. గ్లోబల్ ఫుట్‌ప్రింట్ నెట్‌వర్క్ ప్రకారం మానవులు 1.7 భూమి వనరులను ఉపయోగిస్తున్నారు అంటే మనిషి మనుగడకు సుమారుగా 1.7 భూగోళాలు అవసరం. ఇది ఇలాగే కొనసాగితే 2050 నాటికి మనిషి మనుగడకు 3 భూగోళాలు ఉత్పత్తి చేసే వనరులు అవసరమని అంచనా. భూసహజ వనరులలో మార్పులు, సమతుల్యత దెబ్బతినడం వల్ల భూమి ప్రారంభ దశ నుండి సుమారుగా ఐదుసార్లు భూమి మీద జీవులు సామూహికంగా అంతరించిపోయాయని శాస్త్రవేత్తల అంచనా.మానవ కార్యకలాపాల వల్ల భవిష్‌త్‌లో ఏనాడైనా ఆరవసారి సామూహికంగా అంతరించిపోయే అవకాశం వుందని నిపుణుల అంచనా. భవిష్యత్‌లో భూమి మీద ఉన్న జీవులు సామూహికంగా అంతరించిపోవడానికి కారణం ఒక మహమ్మారి, వాతావరణ మార్పులు, ఒక పెద్ద గ్రహశకలం భూమిని ఢీకొనడం లాంటి కారణాల వల్లకావచ్చు. ఈ నేపథ్యంలో మనిషి మనుగడకు మరొక ఆవాస, నివాస యోగ్యమైన ప్రదేశం అవసరం. అనేక పరిశోధనల ద్వారా అంగారక గ్రహం, చంద్రుని వాతావరణం భూవాతావరణానికి దగ్గర పోలికలున్నాయి తేలింది. ఈ నేపథ్యంలో గత డిసెంబర్ 30వ తారీఖున భారతీయ అంతరిక్ష పరిశోధన స్థానం పిఎస్ఎల్‌వి- సి60 రాకెట్ ద్వారా రోదసిలో వ్యోమనౌకల అనుసంధానం చేయడానికి గాను స్పెస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్‌ను చేపట్టింది. అందులో నాల్గవ దశ అయినా పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంట్ మాడ్యూల్- 4 (పిఒఇఎం-4)లో తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం రూపొందించిన క్రాప్స్ (కాంపాక్ట్ రీసెర్చ్ మాడ్యూల్ ఫర్ ఆర్బిటాల్ ప్లాంట్ స్టడీస్) అనే చిన్న పెట్టెలో 8 అలసంద (బొబ్బర్లు) గింజలను ఉంచి సూక్ష్మగురుత్వాకర్షణ వాతావరణంలో రెండు ఆకుల దశవరకు పెంచారు. అదే విధంగా అమిటీ విశ్వవిద్యాలయం నిర్మించిన అమిటీ ప్లాంట్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్స్ ఇన్ స్పేస్ (ఎపిఇఎంఎస్) పేలోడ్‌లో పాలకూర కణజాలం వృద్ధి చెందడంతో అంతరిక్షంలో సూక్ష్మగురుత్వాకర్షణ వాతావరణంలో మొక్కల సాగుకు చేపట్టిన పరిశోధనలు విజయవంతమయ్యాయి. ఈ రెండు ప్రయోగాలు భారతీయ గ్రహాంతర వ్యవసాయానికి చారిత్రాత్మక మైలు రాయిగా నిలిచాయి. ఈ ప్రయోగాల వల్ల భవిషత్‌లో నిర్మించబోయే భారతీయ అంతరిక్ష కేంద్రనికి తొలి అడుగులుగా పరిగణించవచ్చు. మొక్కలను అంతరిక్షంలో పెంచడం వల్ల వ్యోమగాముల దీర్ఘకాలం అంతరిక్షంలో వుండి పరిశోధనలు చేయడానికి వీలవుతుంది. అదే విధంగా అంతరిక్షంలో స్థిర నివాసాల అధ్యయనానికి తోడ్పడుతుంది. ప్రస్తుతం రెండు అంతరిక్ష కేంద్రాలు క్రియాశీలకంగా ఉన్నాయి. అందులో ఒకటి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కాగా, రెండోది చైనా టియాంగాంగ్ అంతరిక్ష కేంద్రం. ఈ రెండింటిలోనూ సూక్ష్మగురుత్వాకర్షణ వాతావరణంలో మొక్కల పెరుగుదల సౌకర్యాలు వున్నాయి. ప్రధానంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అత్యాధునికమైన జీవపరిశోధన డబ్బాలు, కూరగాయల ఉత్పత్తి వ్యవస్థ, పెట్రి డిష్ ఫిక్సేషన్ యూనిట్, మొక్కల ప్రయోగ విభాగం/ కణ జీవశాస్త్రం ప్రయోగ సౌకర్యం, అధునాతన మొక్కల నివాసం లాంటి వసతులు ఉన్నాయి. ఇప్పటివరకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పాలకూర, క్యాబేజీ, ఆవాలు, అరబిడోప్సిస్ మొదలగు మొక్కలను విజయవంతంగా పెంచారు. భారతదేశం చేపట్టిన చంద్రయాన్ 1 పరిశోధన వల్ల చంద్రుని పై నీటి ఆనవాళ్లు, చంద్రయాన్- 3 కాలు మోపిన ప్రదేశంలో అన్ని రకాల ప్రధాన మూలకాలు, అనేక తక్కువ ప్రధానమైన మూలకాలున్నాయని నిర్ధారించింది. ఈ ప్రయోగాల వల్ల భవిష్యత్ చంద్రునిపై సాగుకు, స్థిర నివాసాల పరిశోధనలకు పునాది రాళ్లు. ఈ విధంగా అంతరిక్షంలో సాగుకు మరిన్ని విజయాలు అందాలని కోరుకుంటూ, వ్యవసాయ అభివృద్ధికి మరిన్ని ప్రత్యేక కృత్రిమ ఉపగ్రహాలు ప్రయోగించాలని ఆశిస్తూ, అంతేకాకుండా భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి పరిధిలో ప్రత్యేకంగా అంతరిక్షంలో సాగుపై అధ్యయనానికి జాతీయ స్థాయిలో ఒక పరిశోధన సంస్థను లేదా కేంద్రాన్ని ఏర్పాటు చేసి దేశ రైతు సాగుకి తోడ్పడాలని కోరుకుందాం.

# 'యువతను నమ్మించి దగా చేసిన చంద్రబాబు సర్కార్'




విజయవాడ: ఈ నెల 12న వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పార్టీ అధినేత జగన్ పిలుపు మేరకు ఫీజు పోరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ తెలిపారు. విద్యార్థులకు అండగా ఉండాలని ఫీజు పోరు, యువత పోరు కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. విద్యార్థులను నమ్మించి కూటమి ప్రభుత్వం మోసం చేసిందని.. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుందని అవినాష్ మండిపడ్డారు. "జగన్ హయాంలో ఉన్నత విద్యను అందించి పథకాలు అమలు చేసింది. కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలను నాశనం చేసింది. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల జీవితాలను నాశనం చేసారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి మోసం చేశారు. జగన్ తెచ్చిన పథకాలు అమలు చేసి ప్రజలకు మంచి చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 12వ తేదీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో కార్యక్రమాలు చేపడతాం" అని అవినాష్ తెలిపారు.

### కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం: స్వామిదాస్

మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్ మాట్లాడుతూ, విద్యా వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. పేదలకు విద్యను దూరం చేయాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. "విద్యతోనే సముల మార్పు సాధ్యం.. దీనికి వ్యతిరేకంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జగన్ పిలుపు మేరకు 12వ తేదీన ఫీజు పోరు చేస్తున్నాం. మెడికల్ కాలేజీలను అమ్ముకొని కార్పొరేట్లకు ఊడిగం చేయాలని ప్రయత్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా తప్పులు సరిచేసుకోవాలి. సూపర్ సిక్స్ పథకాలకు దిక్కులేదు. విద్యా దీవెన, వసతి దీవెన, తల్లికి వందనం పథకాలు మాయం చేశారు. కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు మానుకొని వాస్తవాలు ఒప్పుకోవాలి" అని ఆయన హితవు పలికారు.

### మెడికల్ కాలేజీలను అమ్ముకుంటున్నారు: మొండితోక జగన్మోహన్‌రావు

మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు మాట్లాడుతూ.. వైఎస్సార్, జగన్ హయంలో పేద ప్రజలు ధీమాగా ఉండేవారు. చదువు విషయంలో బెంగ పడేవారు కాదు. జగన్ మంచి చేస్తారనే నమ్మకం వారిలో ఉండేది. మెడికల్ కాలేజీలను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. తప్పులు బయటపడతాయని వైఎస్సార్‌సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వటం లేదు. చంద్రబాబు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు" అని జగన్మోహన్‌రావు హెచ్చరించారు.